RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:74 MONDAY ,AUGUST 24,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :74 సోమవారం, ఆగష్టు 24, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఆ కారణంతోనే యూఎస్ పర్యటనకు

## కేంద్రం అనుమతి నిరాకరించింది



తెలంగాణ పత్రిక: తన అమెరికా పర్యటనకు అనుమతిని రాజకీయ కారణాలతోనే నిరాకరించారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ అంశంపై లండన్ పర్యటనలో ఉన్న ఆయన ఆదివారం స్పందించారు. యూఎస్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై తాను హైదరాబాద్‌లో మాట్లాడతానని స్పష్టం చేశారు. ఈ పర్యటనకు అనుమతి లేకపోవడంతో.. బోస్టన్ వెళ్లకుండానే హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతున్నట్లు తెలిపారు. మిగతా2లో

### అండగా నిలిచిన ఖర్గేకు సీఎం రేవంత్ కృతజ్ఞతలు

- కేంద్రం అనుమతి నిరాకరించడంతో అమెరికా పర్యటన రద్దు
- లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన సీఎం
- ఈ అంశంలో మద్దతిచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు ప్రత్యేక కృతజ్ఞతలు

### ఐఓసీ అమెరికా ఫైర్

- సీఎం హోదాకు తగిన కార్యక్రమాలు లేవంటూ విదేశాంగ శాఖ అభ్యంతరం
- కేంద్రం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఐఓసీ అమెరికా విమర్శ
- సీఎం పర్యటన రద్దయినా, అమెరికాకు వెళ్లనున్న తెలంగాణ అధికారుల బృందం

2

## పేద ప్రజలకు శుభవార్త

## ఆరోగ్యశ్రీ లోకి అదనపు చికిత్సలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్రంలోని పేదలకు కార్పొరేట్ ఉచిత వైద్యం అందించే లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించడం లేదంటూ మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ఆరోగ్యశ్రీ సీఈవో కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో రూ.5లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ కవరేజ్ ఇప్పుడు రూ.10లక్షలకు పెరిగిందని.. ఇప్పుడు ఆరోగ్య శ్రీ కింద 1800పైగా చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారుకుటుంబంలో ఒక్కరికి తీవ్రమైన అనారోగ్యం వస్తే ఆ కుటుంబం ఆర్థికంగా దశాబ్దాల కాలం మిగతా2లో



2

## యువత కొత్త టెక్నాలజీలను నిర్మిస్తోందన్న మోదీ

- జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు
- అంతరిక్ష రంగంలో భారత్ పెట్టుబడిదారులకు ఆకర్షణీయ కేంద్రంగా మారిందన్న పీఎం
- కొత్త టెక్నాలజీలను ఆవిష్కరిస్తున్న జెన్-జీ ఇంజనీర్లపై ప్రధాని ప్రశంసలు
- చంద్రయాన్-3 ల్యాండింగ్ గుర్తుగా ఆగస్టు 23న అంతరిక్ష దినోత్సవం
- 'వికసిత భారత్' లక్ష్యంతో ఈ ఏడాది అంతరిక్ష దినోత్సవ వేడుకలు



## రాహుల్ గాంధీకి దమ్ముంటే తెలంగాణలో 'ఛత్రోంకీ గూంజ్' పెట్టాలి

తెలంగాణ పత్రిక: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి దమ్ముంటే తెలంగాణలో ఛత్రోంకీ గూంజ్ పెట్టాలని ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రామచందర్ రావు సవాల్ విసిరారు. తెలంగా ణకు రావాలని రాహుల్ గాంధీని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణకు రాహుల్ గాంధీని ఒక్క విద్యార్థి కూడా రానివ్వ దని అన్నారు. తెలంగాణలో అడుగుపెడితే రాహుల్ గాంధీని విద్యార్థులే అడ్డుకుంటారని తెలిపారు. గతంలో హైదరాబాద్‌కు మిగతా12లో

## సమ్మె వద్దు... సమస్యలు పరిష్కరిస్తాం

### ఆటో, క్యాబ్ డ్రైవర్లకు మంత్రి పొన్నం భరోసా



- అర్ధరాత్రి నుంచి తలపెట్టిన బంద్‌ను విరమించాలని ఆటో డ్రైవర్లకు మంత్రి పొన్నం విజ్ఞప్తి
- ఛార్జీల సవరణపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ
- ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడి

తెలంగాణ పత్రిక: ఇవాళ అర్ధరాత్రి నుంచి తలపెట్టిన నిరవధిక బంద్ ను విరమించుకోవాలని ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్లకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశా రు. సమ్మెల ద్వారా సమస్యలు పరిష్కారం కావని, చర్చలతో నే సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మిగతా2లో

## తెలంగాణలో మరో కొత్త ఎయిర్‌పోర్ట్

### ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్



తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ ప్రజలకు భారీ శుభవార్త. రాష్ట్రంలో మరో కొత్త ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ కోసం భూమిని సేకరించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. త్వరలోనే భూసేకరణ చేపట్టనున్నారు. ఈ మేరకు రైతుల నుంచి మిగతా2లో

## సిరిసిల్ల అధికారుల అదిరిపోయే ఐడియా



2

విద్యుత్ వైర్లు లాగడానికి నీటిలోకి దిగాల్సిన పనిలేదు.. ప్రాణాలను పణంగా పెట్టాల్సిన అవసరమూ లేదు.. ఆధునిక సాంకేతికతను ఒడిసిపట్టిన విద్యుత్ శాఖ అధికారులు సరికొత్త ప్రయోగానికి తెరతీశారు.

-తెలంగాణ పత్రిక ప్రతినిధి

## మల్లారెడ్డి యూనివర్సిటీపై కేసు





### 'టాక్సిక్' ఈవెంట్‌లో అపశ్రుతి

- యశ్ 'టాక్సిక్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రమాదం
- సౌండ్ బాక్స్ పోల్ కూలి ఇద్దరు యువకులకు గాయాలు
- భద్రతా లోపాలపై మల్లారెడ్డి యూనివర్సిటీ యాజమాన్యంపై కేసు
- వెంటనే స్పందించి అభిమానులను వారించిన హీరో యశ్
- ఈవెంట్ మేనేజర్, చిత్ర యూనిట్‌పైనా కేసు నమోదు

వివరాలు 2లో..

## గచ్చిబౌలి ఘటన.. టౌన్ ప్లానింగ్ అధికారి సస్పెన్షన్

తెలంగాణ పత్రిక: గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో అక్రమంగా నిర్మిస్తున్న ఏడంతస్తుల భవనం శనివారం కుప్పకూలడంతో ఇద్దరు కార్మికులు మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ప్రమాదంపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపట్టింది. ఈ ఘటనలో పక్కనే ఉన్న భవనానికి కూడా నష్టం జరిగింది. ఈ క్రమంలోనే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవడంలో విఫలమైన మాదాపూర్ టౌన్ ప్లానింగ్ అధికారి సంతోశ్ కుమార్‌ను.. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన సస్పెండ్ చేశారు. మిగతా12లో







## తెలంగాణలో విద్యార్థులకు ఏటా రూ.12,000..

2

- జాతీయ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు గడువు రేపటితో ముగింపు
- ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.1,000 చొప్పున నాలుగేళ్ల పాటు ఆర్థిక సహాయం

## హర్మూజ్ జలసంధి మాదే







- హర్మూజ్ జలసంధిని అమెరికా కొత్త భూభాగంగా అభివర్ణించిన ట్రంప్
- మ్యాప్ సహా సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసిన అమెరికా అధ్యక్షుడు
- ట్రంప్ వ్యాఖ్యలను భ్రమలుగా కొట్టిపారేసిన ఇరాన్

తెలంగాణ పత్రిక: అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యా యి. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హ ర్మూజ్ జలసంధిని 'అమెరికా కొత్త భూభాగం'గా అభివర్ణిస్తూ అమెరికామిగతా2లో





## తెలంగాణలో ఎల్లో అలర్ట్

### తెలంగాణలో మంగళవారం వరకు భారీ వర్షాలు

### వాతావరణ శాఖ నుంచి ఎల్లో అలర్ట్ జారీ

### హైదరాబాద్‌లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

తెలంగాణ పత్రిక:తెలంగాణలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నా యి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మంగళవారం (ఆగస్టు 25) వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) హైదరాబాద్ కేంద్రం2లో



## విశాఖ వేదికగా 'బ్రిక్స్' క్రీడా తీర్మానం..

- విశాఖపట్నంలో ముగిసిన బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం
- క్రీడల్లో పరస్పర సహకారానికి సభ్య దేశాల ఉమ్మడి ప్రకటన
- క్రీడా ఉత్పత్తుల తయారీ, సంప్రదాయ క్రీడలపై భారత్ కీలక ప్రతిపాదనలు

2

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS

## మల్లారెడ్డి యూనివర్సిటీపై కేసు

కన్నడ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న 'టాక్సిక్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో అపశ్రుతి చోటుచేసుకుంది. హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీలో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రతా లోపాల కారణంగా ప్రమాదం జరగడంతో, యూనివర్సిటీ యాజమాన్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే, శనివారం రాత్రి మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రాంగణంలో 'టాక్సిక్' చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో అభిమానులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో కొందరు యువకులు స్టేజీని సరిగా చూసేందుకు ఫ్లడ్‌లైట్లు, భారీ సౌండ్ బాక్సులను ఏర్పాటు చేసిన ఇనుప పోల్స్‌పైకి ఎక్కారు. బరువు ఎక్కువ కావడంతో ఓ సౌండ్ బాక్స్ పోల్ ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో స్వల్ప తొక్కిసలాట జరిగి, ఇద్దరు యువకులు గాయపడ్డారు. ప్రమాదం జరిగినప్పుడు యశ్ వేదికపై ప్రసంగిస్తున్నారు. ఘటనను గమనించిన వెంటనే ఆయన తన ప్రసంగాన్ని ఆపి, "అక్కడ అందరూ సురక్షితంగా ఉన్నారా? ఏం జరిగిందో చూడండి" అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లైటింగ్ స్టాండ్లు, మైక్ పోల్స్‌పై ఉన్నవారు వెంటనే కిందకు దిగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమాచారం అందుకున్న పేట్‌బషీరాబాద్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన ఇద్దరు యువకులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక భద్రతా ప్రమాణాలు, జన నియంత్రణ నిబంధనలు పాటించడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ మల్లారెడ్డి యూనివర్సిటీ యాజమాన్యం, ఈవెంట్ మేనేజర్‌పై కేసు నమోదు చేశారు. దీంతో పాటు చిత్ర యూనిట్‌పై కూడా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## ఆ కారణంతోనే యూఎస్ పర్యటనకు.. కేంద్రం అనుమతి నిరాకరించింది

యూఎస్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై తాను హైదరాబాద్‌లో మాట్లాడతానని స్పష్టం చేశారు. ఈ పర్యటనకు అనుమతి లేకపోవడంతో.. బోస్టన్ వెళ్లకుండానే హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతున్నట్లు తెలిపారు. మరికొన్ని గంటల్లో హైదరాబాద్‌కు చేరుకుంటానని సీఎం చెప్పారు. లండన్ పర్యటనలో అన్ని సమావేశాలు, కార్యక్రమాలు పూర్తి చేశానని వివరించారు. తన అమెరికా పర్యటనకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేతలతోపాటు ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. 10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి గత బుధవారం అర్ధరాత్రి న్యూఢిల్లీ నుంచి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. లండన్ పర్యటన ముగించుకుని.. అనంతరం యూఎస్‌లో ఆయన పర్యటించాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ యూఎస్ పర్యటనకు కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించింది. ఆయన పర్యటనను ఎందుకు నిరాకరించామో కూడా వివరించింది. అయితే సీఎం రేవంత్ యూఎస్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ యూఎస్ పర్యటనను కేంద్రం కావాలనే అడ్డుకుందంటూ ఆయన మండిపడ్డారు. ఇంకోవైపు సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అమెరికా విభాగం అసంతృప్తి వ్యక్తం చేసింది. గుజరాత్ సీఎంకు యుఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తెలంగాణ సీఎంకు నిరాకరించడం.. ద్వంద్వ వైఖరికి నిదర్శమని ఆరోపించింది.

## తెలంగాణలో ఎల్లో అలర్ట్.. పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) హైదరాబాద్ కేంద్రం వెల్లడించింది. వర్షాలతో పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల సంభవించే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రానికి 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. హైదరాబాద్ నగరంలో ఆగస్టు 25 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడతాయని, బలమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. శనివారం నగరంలోని షేక్‌పేటలో అత్యధికంగా 43.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ గణాంకాల ప్రకారం, నిన్న రాష్ట్రంలో అత్యధికంగా కుమురం భీం జిల్లాలో 66 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు తమ ప్రయాణాలను తదనుగుణంగా ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# యువత కొత్త టెక్నాలజీలను నిర్మిస్తోందన్న మోదీ

ఈ సందర్భంగా జెన్-జీ యువత సరికొత్త టెక్నాలజీలను నిర్మిస్తోందని ప్రశంసించారు. ఆదివారం ప్రధాని మోదీ తన ప్రసంగాలతో కూడిన ఒక వీడియోను పంచుకున్నారు. "అయోధ్యలో నేను చెప్పినట్లుగా ఇది ఒక కొత్త మార్పునకు నాంది. ఈ కొత్త శకంలో, ప్రపంచ క్రమంలో భారత్ తన అంతరిక్ష ఉనికిని స్థిరంగా విస్తరిస్తోంది. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలన్న మన సంకల్పంలో అంతరిక్ష రంగం కీలక పాత్ర పోషిస్తుంది" అని మోదీ పేర్కొన్నారు. దేశ యువతను కొనియాడుతూ "ఈ రోజు మన జెన్-జీ ఇంజనీర్లు, డిజైనర్లు, కోడర్లు, శాస్త్రవేత్తలు కొత్త సాంకేతికతలను ఆవిష్కరిస్తున్నారు. ప్రొపల్షన్ సిస్టమ్స్ నుంచి శాటిలైట్ ప్లాట్‌ఫారమ్‌ల వరకు, మన యువత గతంలో ఊహించని రంగాల లో పనిచేస్తోంది" అని అన్నారు. ఇస్రో విజయాలు ఎంతోమంది పిల్లలకు శాస్త్రవేత్తలు కావాలనే స్ఫూర్తిని ఇస్తున్నాయని చెప్పారు. 2023లో ఇదే రోజున చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగిన చారిత్రక ఘట్టానికి గుర్తుగా ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది "వికసిత భారత్ దిశగా: ఆవిష్కరణ, సహ కారం, ప్రపంచ అంతరిక్ష నాయ కత్వం" అనే థీమ్ తో వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మాట్లాడుతూ, దేశ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయ డానికి ఆవిష్కరణలు, భాగస్వామ్యా లు ఎంతో అవసరమని పిలుపునిచ్చారు.

# తెలంగాణలో మరో కొత్త ఎయిర్‌పోర్ట్..

తెలంగాణ ప్రజలకు భారీ శుభవార్త. రాష్ట్రంలో మరో కొత్త ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ కోసం భూమిని సేకరించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. త్వరలోనే భూసేకరణ చేపట్టనున్నారు. ఈ మేరకు రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నట్లు తెలుస్తోందితెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్. రాష్ట్రంలో మరో కొత్త ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఈ మేరకు భూసేకరణ చేపట్టేందుకు ప్రభుత్వం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. అదే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్. ఆదిలాబాద్‌లో ఇప్పటికే ఎయిర్‌స్ట్రిప్ ఉండగా.. ఇప్పుడు అది ఉపయోగంలో లేదు. దానిని అనుకుని ఉన్న స్థలంతో పాటు మరికొంత స్థలాన్ని సేకరించి ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కొత్త ఎయిర్‌పోర్ట్ నిర్మించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేశాయి. ఇప్పటికే దీని కోసం 2069 ఎకరాలను సేకరించాలని నిర్ణయించగా.. తొలి విడతలో 160.32 ఎకరాల సమీకరణకు ఇప్పుడు నోటిఫికేషన్ జారీ చేసింది. త్వరలోనే భూసేకరణను అధికారులు చేపట్టనున్నారు.

**ఎయిర్‌పోర్టులపై వేగం పెంచిన సర్కార్**

తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై రేవంత్ సర్కార్ వేగం పెంచింది. ఇప్పటికే వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి రెడీ అయింది. ఇప్పటికే భూమిని సేకరించగా.. త్వరలోనే నిర్మాణ పనులను ప్రారంభించనుంది. ఇక రామగుండం, కొత్తగూడెం ఎయిర్‌పోర్టులకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇప్పుడు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ కోసం భూసేకరణకు సిద్ధమైంది. అర్లి-బి పరిధిలో 58 మంది రైతుల భూములు ఉండగా.. కచ్ కంటి, టాక్లి ఏరియాల్లో భూమి కోసం నోటిఫికేషన్ ఇచ్చింది. 60 రోజుల్లో అభ్యంతరాలు ఉంటే రైతులు తెలపాలని కోరింది. కచ్ కంటి ఏరియాలో 29.19 ఎకరాలను సేకరించనుండగా.. టాక్లి గ్రామంలో 5.20 ఎకరాలను సేకరించనుంది. ఈ మేరకు ఆర్డీఓ జగదీశ్వర్ రావు నోటిఫికేషన్ జారీ చేశారు. రైతులకు అభ్యంతరాలు ఉంటే 60 రోజుల్లోగా రాతపూర్వకంగా తెలపాలని సూచించింది. త్వరలోనే అధికారులు గ్రామసభలు నిర్వహించి పరిహారం విషయంలో అభిప్రాయ సేకరణ చేయనున్నారు. భూసేకరణ పూర్తయిన తర్వాత పనులను ప్రారంభించనున్నారు.

**ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుపై ఆసక్తి**

అయితే ఆదిలాబాద్ పట్టణం నుంచి అనుకుంట మీదుగా వెళ్లే ప్రధాన రహదారిని కచ్ కంటి గుండా మళ్లిస్తారని తెలుస్తోంది. అయితే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి బెంగళూరు నుంచి వచ్చిన ఇండియన్ కోస్ట్ గార్డ్ సర్వీస్ విభాగ బృందం ఏరియల్ సర్వే చేపట్టింది. దీంతో పాటు ఇప్పుడు భూసేకరణ ప్రక్రియ కూడా చేపట్టింది. దీంతో ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఈ ఎయిర్‌పోర్ట్ పూర్తయితే ఆదిలాబాద్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది. ఇక వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ పనులను త్వరలో ప్రారంభించనుండగా.. ప్రధాని మోదీని శంకుస్థాపనకు ఆహ్వానిస్తారని తెలుస్తోంది. వచ్చే నెలలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాత్రమే ఉండటం వల్ల దూర ప్రాంతాల ప్రజలు ఇక్కడికి రావాలంటే చాలా సమయం పడుతుంది

# సమ్మె వద్దు.. సమస్యలు పరిష్కరిస్తాం

ఇవాళ అర్ధరాత్రి నుంచి తలపెట్టిన నిరవధిక బంద్‌ను విరమించుకోవాలని ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్లకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సమ్మెల ద్వారా సమస్యలు పరిష్కారం కావని, చర్చలతోనే సాధ్యమ వుతాయని ఆయన స్పష్టం చేశారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, వారు చర్చలకు సహకరించాలని కోరారు. హుస్నాబాద్‌లో పర్యటించిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఆటో కార్మికుల ప్రధాన డిమాండ్లలో ఒకటైన ఛార్జీల సవరణపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలో 2015 నుంచి ఆటో ఛార్జీలు పెరగలేదన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, పెరుగుతున్న నిర్వహణ వ్యయాలను దృష్టిలో ఉంచుకుని ఛార్జీల పెంపుపై అధ్యయనం చేసేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీలో రవాణా శాఖ అధికారులతో పాటు ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులకు కూడా స్థానం కల్పి స్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఆటో కార్మి కుల కోసం ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాల ని కేబినెట్ ఇప్పటికే నిర్ణయం తీసుకుందని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ బోర్డు కార్యకలా పాలు ప్రారంభిం చేందుకు వీలుగా మార్గదర్శకాలను త్వర లోనే ఖరారు చేస్తామని పేర్కొన్నారు. గతంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎంత సీరియస్‌గా తీసుకుని పరిష్కరించామో, అదే రీతిలో ఆటో కార్మికుల సమ స్యలనూ పరిష్కరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆటో డ్రైవర్ల ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారు.పాత డీజిల్, పెట్రోల్ ఆటోలను స్క్రాప్ చేసి కొత్త ఎలక్ట్రిక్ ఆటోలను కొనుగోలు చేసే డ్రైవర్లకు ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు.

# సిరిసిల్ల అధికారుల అదిరిపోయే ఐడియా..

ప్రాణాలను పణంగా పెట్టాల్సిన అవసరమూ లేదు.. ఆధునిక సాంకేతికతను ఒడిసిపట్టిన విద్యుత్ శాఖ అధికా రులు సరికొత్త ప్రయోగానికి తెరతీశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో లోతైన నీటి కుంట మీదుగా డ్రోన్ సాయం తో 11 కేవీ విద్యుత్ తీగలను సురక్షితంగా తరలిం చి ఔరా అనిపించారు. విద్యుత్ రంగంలో సాంకేతికతను సమర్థవంతంగా విని యోగిస్తూ అధికారులు ఓ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. సాధారణంగా కష్టత రమైన, ప్రాణాపాయం ఉండే పనులను సైతం ఆధునిక టెక్నాలజీతో అత్యంత సులువుగా, సురక్షితంగా పూర్తి చేయ వచ్చని నిరూపించారు. సిబ్బంది ప్రాణాలను రిస్క్‌లో పెట్టకు ండా డ్రోన్ సాయంతో నీటి కుంట మీదుగా విద్యుత్ తీగల ను అవతలి గట్టుకు చేర్చి లైన్ ఏర్పాటు పనులను విజయవంతంగా పూర్తి చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల పరిధిలోని మల్లప్పకుంట ప్రాంతంలో కొత్తగా 11 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు పనులు చేపట్టారు. ఈ క్రమంలో ఒక విద్యుత్ స్తంభం నుంచి మరో స్తంభానికి లైన్ లాగాల్సి వచ్చింది. అయితే రెండు స్తంభాల మధ్య భారీగా నీటితో నిండిన కుంట ఉండటంతో పనులు ముందుకు సాగలేదు. నీటి లోతు ఎక్కువగా ఉండటంతో సిబ్బంది నీటిలోకి దిగి వైర్లను లాగడం అత్యంత ప్రమాదకరంగా మారింది. రంగంలోకి డ్రోన్.. 200 మీటర్ల ప్రయోగం సక్సెస్ సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకున్న విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించి డ్రోన్‌ను రంగంలోకి దించారు. విద్యుత్ తీగను డ్రోన్‌కు పటిష్టంగా అనుసంధానించారు. నీటిపై నుంచి సుమారు 200 మీటర్ల దూరంలో ఉన్న అవతలి గట్టుపై గల విద్యుత్ స్తంభం వద్దకు డ్రోన్ ద్వారా తీగను సురక్షితంగా తరలించారు. అనంతరం సిబ్బంది చెరువు కట్ట మీదుగా అవతలి వైపునకు చేరుకుని, వైరును స్తంభానికి బిగించి లైన్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ప్రశంసల జల్లు సిబ్బంది నీటిలోకి దిగాల్సిన అవసరం లేకుండా, ఎలాంటి ప్రమా దాలు జరగకుండా డ్రోన్ సాయంతో ఈ క్లిష్టమైన పనిని పూర్తి చేయడం అందరినీ ఆకట్టుకుంది. విద్యుత్ నిర్వహణ పనుల్లో ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా సమ యం ఆదా అవ్వడమే కాకుండా సిబ్బందికి పూర్తి రక్షణ లభిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కష్టతరమైన ప్రదేశాల్లో పనుల కోసం మరిన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగిస్తామని తెలిపారు.

## ఐఓసీ అమెరికా ఫైర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ఫలితంగా ఆయన పర్యటన రద్దయింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఓసీ) అమెరికా విభాగం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఇది కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆరోపించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పర్యటనలో భాగంగా హార్వర్డ్, మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ), నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ, వర్జీనియా టెక్ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల ప్రతినిధులతో సమావేశం కావాల్సి ఉంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు విద్యాపరమైన అవకాశాలను పెంపొందించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం. అయితే, ముఖ్యమంత్రి హోదాకు, పర్యటన లక్ష్యానికి తగిన స్థాయిలో ఈ కార్యక్రమాలు లేవని పేర్కొంటూ కేంద్ర విదేశాంగ శాఖ (ఎంఈఏ) అనుమతి నిరాకరించింది. కేంద్రం నిర్ణయంపై ఐఓసీ అమెరికా విభాగం తీవ్రంగా స్పందించింది. గతంలో గుజరాత్ ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు అనుమతినిచ్చిన కేంద్రం, తెలంగాణ సీఎం పట్ల వివక్ష చూపడం రాజకీయ కక్ష సాధింపేనని విమర్శించింది. అభివృద్ధి, విద్య, ఆవిష్కరణలకు సంబంధించిన అంశాలను రాజకీయ కోణంలో చూడటం తగదని హితవు పలికింది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణకు రావాల్సిన పెట్టుబడులు, విద్యాపరమైన భాగస్వామ్యాలకు ఆటంకం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి పర్యటన రద్దయినప్పటికీ, రాష్ట్ర అధికారుల బృందం మాత్రం ముందుగా ఖరారైన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అమెరికా పయనం కానుంది.

### అండగా నిలిచిన ఖర్గేకు సీఎం రేవంత్ కృతజ్ఞతలు

తన అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం 'రాజకీయ కారణాలతో' అనుమతి నిరాకరించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ క్లిష్ట సమయంలో తనకు బలమైన మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. లండన్‌లో తాను చేపట్టాల్సిన అధికారిక సమావేశాలు, కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, కేంద్ర విదేశాంగ శాఖ తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించినందున, తొలుత అనుకున్న ప్రకారం బోస్టన్‌కు వెళ్లకుండానే తన పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. "గడిచిన మూడు రోజులుగా లండన్‌లో నాకు లభించిన మద్దతుకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ అంశంలో నాకు మద్దతుగా నిలిచిన పార్టీకి, నాయకులకు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ధన్యవాదాలు. హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తర్వాత సంబంధిత అన్ని విషయాలపై మాట్లాడతాను" అని రేవంత్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

**-కేంద్రం తీరుపై మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం**

అంతకుముందు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాలకు పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రులు చేసే పర్యటనలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. కేంద్రం పక్షపాత వైఖరితో వ్యవహరిస్తోందని ఆరోపించారు.

## పేద ప్రజలకు శుభవార్త
## ఆరోగ్యశ్రీలోకి అదనపు చికిత్సలు..!

రాష్ట్రంలోని పేదలకు కార్పొరేట్ ఉచిత వైద్యం అందించే లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించడం లేదంటూ మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ఆరోగ్యశ్రీ సీఈవో కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో రూ.5లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ కవరేజ్ ఇప్పుడు రూ.10లక్షలకు పెరిగిందని.. ఇప్పుడు ఆరోగ్య శ్రీ కింద 1800పైగా చికిత్సలు అందిస్తున్నట్టు తెలిపారు. కుటుంబంలో ఒక్కరికి తీవ్రమైన అనారోగ్యం వస్తే ఆ కుటుంబం ఆర్థికంగా దశాబ్దాల కాలం వెనక్కి వెళ్లే పరిస్థితి ఉంటుంది. ఆస్తులు అమ్ముకోవడం, అప్పులపాలు కావడం పేద, దిగువ మధ్యతరగతి వర్గాలకు సర్వసాధారణంగా మారింది. అలాంటి సంక్షోభ సమయంలో తెలంగాణ ప్రభుత్వ తీసుకొచ్చిన 'ఆరోగ్యశ్రీ' పథకం నిరుపేదలకు కొండంత అండగా, జీవనదాయినిగా నిలుస్తోంది. గతంలో కుటుంబానికి చికిత్స పరిమితి రూ. 5 లక్షల వరకు మాత్రమే ఉండేది. దీనివల్ల పెద్ద ఆపరేషన్లకు రోగులు సొంత డబ్బులు వెచ్చించాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆ పరిమితిని ప్రభుత్వం రూ.10 లక్షలకు పెంచడంతో బాధితులకు ఆర్థిక భయం తొలగిపోయింది. గుండె మార్పిడి, క్యాన్సర్ రేడియేషన్, కిడ్నీ మార్పిడి వంటి ప్రధాన శస్త్రచికిత్సలతో సహా దాదాపు 1,835 రకాల చికిత్సలు ఉచిత పరిధిలోకి వచ్చాయి.కార్పొరేట్ స్థాయిలో నగదు రహిత వైద్యం ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న రోగి ఆసుపత్రిలో చేరిన క్షణం నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సేవల నిరంతరాయానికి, నెట్‌వర్క్ ఆసుపత్రుల బకాయిల చెల్లింపులకు వైద్యారోగ్య శాఖ దాదాపు ?400 కోట్లకు పైగా నిధులను విడుదల చేసింది.నెట్‌వర్క్ ఆసుపత్రుల వేగవంతమైన సేవలు ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వందలాది ప్రైవేట్, కార్పొరేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ కౌంటర్లు నిరంతరం సేవలందిస్తున్నాయి. నిధుల విడుదలను క్రమబద్ధీకరించడంతో ప్రైవేట్ ఆసుపత్రులు సైతం ఉత్సాహంగా బాధితులకు తక్షణ వైద్యం అందిస్తున్నాయి. పేదరికంతో వైద్యాన్ని వాయిదా వేసుకునే రోజులకు చరమగీతం పాడుతూ, ఆరోగ్య తెలంగాణ దిశగా ఈ పథకం బలమైన పునాదిగా మారుతోంది.

**-మాజీ మంత్రి వ్యాఖ్యలపై సీఈవో స్పందన**

ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించడం లేదంటూ మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన విమర్శలపై ఆరోగ్యశ్రీ సీఈవో స్పందించారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. గతంలో కంటే ఇప్పుడు మరిన్ని వ్యాధులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చి పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని ఆయన వెల్లడించారు.

# ఎమ్మార్పీఎస్ కోటగిరి మండల నూతన కమిటీ ఎన్నిక

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 23.

కోటగిరి మండల కేంద్రంలోని ఏబీఆర్ ఫంక్షన్ హాల్ నందు నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ మాసాయిపేట యాదగిరి మాదిగ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ సోంపూర్ పొంచిరాం మాదిగ ఆధ్వర్యంలో కోటగిరి మండల ఎంఆర్పిఎస్ నూతన కమిటీని ఎన్నుకు న్నారు. మండల అధ్యక్షునిగా కొండాపూర్ పోశెట్టి మాదిగ కోటగిరి, ఉపాధ్యక్షులుగా తమ్మూరి శ్రీను ఎత్తోండ, దేగం శంకర్ లింగాపూర్, గడ్డం కృష్ణ కుమార్ యాద్గర్ పూర్, ప్రధాన కార్యదర్శిగా కర్రె వార్ శ్రీకాంత్ ఎక్లాస్ పూర్ క్యాంప్, కార్యదర్శిగా సాయిబాబా బస్వాపూర్, ప్రచార కార్యదర్శిగా ఎడ్ల సాయిలు రాంపూర్, ఎడ్ల శంకర్,కోశాధికారిగా కన్నం శ్రీనివాస్ కోటగిరి,కార్యవర్గ సభ్యులుగా మేత్రి రాజు కన్నం సాయిలు శ్రీనివాస్ రేణి ప్రశాంత్ గడ్డం శివకుమార్ లను నియమించడం జరిగిందని జిల్లా ఇన్చార్జ్ మాసాయిపేట యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొండాపూర్ పోశెట్టి



మాట్లాడుతూ.... మండలంలోని వివిధ గ్రామాల మాదిగ కులస్తులందరికి ఏకతాటిపై తీసుకువచ్చి మాదిగ సంఘాలకు బలోపేతం చేయుటకు నా వంతు కృషి చేస్తానన్నారు. మండల కమిటీని ఎంపిక చేసి బాధ్యతలను అప్పజెప్పినందుకుగాను ఎల్లవేళల అందుబాటులో ఉంటూ యువకులకు మాదిగ కులస్తులకు అభివృద్ధి పరచే విధంగా కార్యచరణ చేసుకుంటూ, రూపొందించుకుంటామన్నారు ఎల్లవే ళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు మండల కమిటీ ద్వారా సేవలను అందిస్తామన్నారు. అనంతరం మండల కమిటీకి జిల్లా ఇంచార్జ్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్ లు కలసి ఘనంగా



సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమ ంలో వివిధ గ్రామాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోటగిరి యువకులు గవ్వల అశోక్ పేగు లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీ&ఎస్ గ్రేడ్-డి పోస్ట్ ల భర్తీ కొరకు అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 23

సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ టెక్నీషియన్(ల్యాబ్), టిఅండ్ఎస్ గ్రేడ్-డి జూనియర్ టెక్నీషియన్(ఎక్స్-రే), టిఅండ్ఎస్ గ్రేడ్-డి పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ & పిజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. జూనియర్ టెక్నీషియన్(ల్యాబ్), టిఅండ్ఎస్ గ్రేడ్-డి '15' ఖాళీల కు గాను అర్హులయిన '72' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '70'మంది అభ్యర్థులు జూనియర్ టెక్నీషియన్(ఎక్స్-రే), టిఅండ్ఎస్ గ్రేడ్-డి '6' ఖాళీల కు గాను అర్హులయిన '7' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా '7'మంది హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష విజిలెన్స్ & సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ & పిజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) ఈఈ & ఆర్సి ఏ.జే.ఎం





మురళీధర రావు ఏజిఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీ ధర రాజు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీల నలో జిఎం(పర్సనల్) ఈఈ & ఆర్సి ఏ.జే.ఎం మురళీధర రావు ఏజిఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీ ధర రాజు, ఏజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ బి.సమ్మయ్య, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ఆఫీసర్స్ ఎండి.గౌసుద్దీన్, షిండే సాయినాథ్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద ఇతర అధికారులు, విజిలెన్స్ &సెక్యూరిటీ సిబ్బంది, రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంగపేటలో బడే నాగజ్యోతి విస్తృత పర్యటన

మంగపేట,ఆగస్టు,23(తెలంగాణ పత్రిక)

మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.తిమ్మంపేటలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముప్పారపు సందీప్ నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ను ప్రారంభించి, వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం కమలాపురంలో శ్రీజ-- అరవింద్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నర్సాయిగూడెం, సంగంపల్లి, దోమెడ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ధైర్యం





చెప్పారు. మల్లూరు గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాయం లక్ష్మయ్య, గుండెబోయిన రాములమ్మ మృతికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. మల్లూరు గ్రామానికి చెందిన చిట్యాల శ్రీనివాస్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంగపేట పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ తండ్రి తోట వీరయ్య మృతితో ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. కష్టసుఖాల్లో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.ఈ పర్యటనలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, సామాజిక మాధ్యమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పోతంగల్ మండల కమిటీ ఎన్నిక





-అధ్యక్షునిగా నేరోల్ల అశోక్ మాదిగ

పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగష్టు 23.

పోతంగల్ మండల కేంద్రంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ మసాయిపేట యాదగిరి మాదిగ, బాన్సువాడ నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇన్చార్జ్ పొంచిరాం ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా నేరోల్ల అశోక్ మాదిగ, ఉపాధ్యక్షులుగా హరిదాసు మాదిగ చేతనగర్, మేత్రి గంగారం కోడిచర్ల, చంద్రకాంత్ సుంకిని, ప్రధాన కార్యదర్శిగా కర్రె సాయినాథ్ మాదిగ సోంపూర్,కార్యదర్శిగా గాయక్వాడ్ సంతోష్ కుమార్ సుంకిని,ప్రచార కార్యదర్శి జెండా విట్టల్ హంగార్గ, బాలయ్య కల్లూర్,కంబ్లే రాజేష్ చేత నగర్, కోశాధికారిగా గొంటి నవీన్ మాదిగ దోమలేడిగి, కార్యవర్గ సభ్యులుగా ఎర్రోల్ల గజేందర్ సోనాలి లాలయ్య గొంటి సురేష్ కుమార్ నియమిత లయ్యారని నిజామాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి, బాన్సువాడ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ సోంపూర్ పొంచిరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు నాగయ్య పోతంగల్ మండల ంలో ఉన్న వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

-జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 23

ఆగస్ట్ 24 వ తేదీ, సోమవారం కలెక్టరేట్లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఉమ్మడి ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ గడల శ్రీనివాసరావు



కొత్తగూడెం / ఆగస్టు 23 ( తెలంగాణ పత్రిక)

ఉమ్మడి ఖమ్మం-నల్లగొండ-వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జనసేన పార్టీ అభ్యర్థిని ముందస్తుగా ప్రకటించింది. జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, అధికార ప్రతినిధి, ఉమ్మడి ఖమ్మం జిల్లా సమన్వయకర్త డాక్టర్ గడల శ్రీనివాసరావును పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. జనసేన జాతీయ కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ ల ప్రతిపాదన మేరకు జనసేన జాతీయ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ డాక్టర్ గడల పేరుకు ఆమోదం తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలో ఉన్నత స్థాయిలో సేవలందించిన డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వైద్యరంగంలో విశేష సేవలు అందించారని పార్టీ పేర్కొంది. ఈ సందర్భంగా డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పట్టభద్రులు, ఉద్యోగులు, యువత, విద్యావంతులు, మేధావుల సమస్యలను శాసన మండలి వేదికగా బలంగా వినిపించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఉమ్మడి మూడు జిల్లాల పట్టభద్రులు తనకు ఆశీస్సులు అందించి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. తనను అభ్యర్థిగా ప్రకటించినందుకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, జాతీయ కార్యదర్శి రామ్ తాళ్లూరి, రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రుల మద్దతుతో ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకుని తెలంగాణలో జనసేన సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.

# డిస్కస్ త్రోలో ప్రథమ స్థానం

-రాష్ట్రస్థాయి పోటీలకు ఎస్. నిహారిక ఎంపిక

కామారెడ్డి, ఆగస్టు 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో దోమకొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో గురుకుల పాఠశాలకు చెందిన ఎస్. నిహారిక డిస్కస్ త్రో విభాగంలో ప్రథమ స్థానం సాధించి సత్తా చాటింది. ఆమె ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు ఈ నెల 26న హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు నిహారికను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్య సుధా, ఎస్వీపీ మీనాక్షి, జేవీపీ కవిత, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీలత, రమ్య నిహారికను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, దోమకొండకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు వస్త్రాలు అందజేసిన మాజీ జడ్పిటిసి తిర్మల్ గౌడ్



కామారెడ్డి ,ఆగస్టు 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిర్మల్ గౌడ్ నూతన వస్త్రాలను అందజేశారు. ఆదివారం దోమకొండలో రావులపల్లి పూజిత- రంజిత్ గౌడ్, కామిండ్ల లక్ష్మి- అంజయ్య, అయ్యవారి ఉమారాణి- స్వామి నిమ్మ సరిత -బాలరాజ్ లు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా వారికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు ఇళ్లు మంజూరి లబ్ది చేకూరుతుందన్నారు. మండలంలో 461 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. రెండో దశలో గుడిసెలు ఉన్న వారికే ప్రాధాన్యం ఇవ్వగా, మండలంలో 17 ఇళ్లు కొత్తగా మంజూరు అయ్యాయన్నారు. వివిధ దశల్లో ఆర్థికంగా లేక అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలకు సైతం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరు ఇస్తున్నట్లు తెలిపారు. బేస్ మెట్, పిల్లర్స్, గోడలు కలిగిన వారికి, ఇళ్లు కూలిపోయిన వారికి ఇళ్ల మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు రావటం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆశ బోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు అనంతరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, నాయకులు తాటిపల్లి శ్రీకాంత్, అబ్రబోయిన స్వామి, నర్సింలు, షమ్మీ, కొండ ఆంజనేయులు, రాజేందర్, ఖలీం, బట్టి రాములు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## లచ్చగూడెం గడ్డిచెరువును పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు23):

టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డిచెరువును ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదివారం ఉదయం పరిశీలించారు. గడ్డిచెరువులో నీరు లేకపోవడంతో గ్రామంలోని రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రామప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. రైతుల సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య సింగరేణి జీఎం కృష్ణయ్యతో కలిసి బైక్ పై నేరుగా గడ్డిచెరువును స్వయంగా పరిశీలించారు. అనంతరం ఓపెన్‌కాస్టో అందుబాటులో ఉన్న నీటిని తక్షణమే గడ్డిచెరువులోకి చేరేవిధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్, నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, లచ్చగూడెం సర్పంచ్ ఎదలపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి సంక్షిత స్థానం లభిస్తుంది

-దోమకొండ సింగిల్ విండో చైర్మన్ అనంతరెడ్డి

కామారెడ్డి ,ఆగస్ట్ 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి సముచిత స్థానం అందించడం లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కామారెడ్డి నియోజకవర్గంలో ముందున్నారని కామారెడ్డి జిల్లా దోమకొండ వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా నియామకమైన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా నాయకునిగా మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ క్రమశిక్షణ గల సీనియర్ కార్యకర్తగా పార్టీ సేవలు అందించాలని గుర్తు చేసుకున్నారు షబ్బీర్ అలీ తనను గుర్తించి దోమకొండ సింగిల్విండో చైర్మన్ గా నామినేట్ చేయడంలో తనకు న్యాయం చేశారని ఆయన గుర్తు చేశారు పార్టీ తనకు సముచిత స్థానం కల్పించిందన్నారు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్లకి అనంతరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు .కాంగ్రెస్ పార్టీలో అందరికీ తగిన స్థాయిలో గుర్తించడం జరుగుతుందని ఆయన వివరించారు.

# విద్యాభివృద్ధితోనే సమాజంలో గౌరవం

- ప్రముఖ న్యాయవాది బెత్తపు లక్ష్మణ్

జగిత్యాల టౌన్, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ డిక్కీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రముఖ సీనియర్ న్యాయవాది బెత్తపు లక్ష్మణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే సమాజంలో ఆత్మగౌరవం సామాజిక పురోగతి సాధ్యమని అన్నారు. అంబేద్కర్ వారసులుగా



జీవించడం మనందరి అదృష్టమని ఆయన చూపిన బాటలో నడుస్తూ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. విగ్రహ సాధనలో 1993 కాలం జగిత్యాలలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం కల్లేపల్లి రామ్ లక్ష్మణ్ బొల్లం విజయ్ కుమార్ కొప్పుల వెంకటరమణ నక్కల లక్ష్మీనారాయణ మల్యాల ప్రతాప్ తదితర సీనియర్లు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. వారి నిరంతర శ్రమ ఫలితంగానే 2004 మార్చిలో విగ్రహ ఆవిష్కరణ సాధ్యమైందని తెలిపారు. డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ సమానత్వం స్వేచ్ఛ సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య ఆనంతుల కాంతారావు బిట్ల నర్సయ్య భోగ ఓంప్రకాష్ చిత్తారి మల్లయ్య, నకుమల్ల లక్ష్మీనారాయణ మద్దెల సంపత్ చిత్తారి ప్రభాకర్ కడమండ కమలాకర్ సంకె మహేష్ దాసండ్ల కమలాకర్ దుమాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఆర్మీ జవాన్ గంగాధర్ కు ఘన సన్మానం

పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగస్టు 23.

పోతంగల్ మండలంలోని హంగార్గ గ్రామానికి చెందిన గొడుగు గంగాధర్ ఇండియన్ ఆర్మీ ఉద్యోగంలో చేరి దేశ రక్షణ సేవలో పాల్గొని పదవీ విరమణ పొంది స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక సర్పంచ్ నీరడి ఉదయభాస్కర్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో గొడుగు గంగాధర్ కు ఆయన సతీమణి కానిస్టేబుల్ దైవశాలకు ఘనంగా సన్మానించారు. గంగాధర్ బాల్యమిత్రులు ఆయనకు ఆప్యాయతగా పలకరించి ఆయన దేశ రక్షణలో చేసిన సేవలను గుర్తుచేసుకొని బాల్య మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ గంగాధర్ సతీమణి దైవశాలకు దంపతులకు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి మెమొంటోను అందజేశారు. పలువురు మాట్లాడుతూ.... హంగార్గ గ్రామం నుండి దేశ రక్షణ సేవలో ఉద్యోగం పొంది దేశం కోసం కుటుంబాన్ని వదిలి వారి తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ భారతదేశ ప్రజల కొరకు సేవలను అందించి స్వగ్రామానికి విచ్చేసిన శుభ సందర్భంగా



ఆయనకు గ్రామస్తులు ఆయన బాల్యమిత్రులు యువకులు అభినందించారు. గ్రామాలలో తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం చేయుటకు ఇష్టం లేకపోయినా గంగాధర్ తల్లీదండ్రులు దేశ రక్షణ కోసం సేవ చేయాలని చెప్తూ ధైర్యాన్ని కల్పించి ఉద్యోగం చేయుటకు పంపించరాని గుర్తు చేసుకున్నారు.ఆర్మీ జవాన్ గంగాధర్ తరపున సొంత గ్రామమైన హంగార్గ పాఠశాలలో ఆయన వంతుగా విద్యార్థిని విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఆయన దేశ రక్షణలో ఉంటూ గ్రామానికి ఎంతో కొంత సేవ చెయ్యాలని దృఢ సంకల్పంతో



గ్రామాలలోని చేపట్టే కార్యక్రమాలకు ఆయన వంతుగా సహాయ సహకారాలు అందించేవారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీరడి ఉదయ్ భాస్కర్ ఉప సర్పంచ్ గోపాల్ మాజీ ఏఎంసి చైర్మన్ నిరడి గంగాధర్ గ్రామ పెద్దలు వీరుగొండ పంజా గోవింద్ ఈర్వంత్ గొడుగు శుభాష్ నీరడి రవి ఆర్మీ విశ్రాంతి ఉద్యోగులు విశ్వంభర్ పటేల్ జంగం సంజీవ్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయ బృందం బాల్య మిత్రుడు గంధపు చిరుత దత్తు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సత్రంలో అదనపు గదులను ప్రారంభించిన విప్

వేములవాడ, ఆగస్టు,23, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు..ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆదనపు గదుల నిర్మాణానికి దాతలు, కుల పెద్దలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.. రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపు కుల



అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.అదనపు గదుల నిర్మాణానికి



సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఇల్లందు రైల్వేస్టేషన్ పునరుద్ధరణకు బీఆర్ఎస్ మద్దతు

తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు23):

ఇల్లందులో గతంలో ప్రజలకు అందుబాటులో ఉన్న రైల్వే సేవలను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కంచర్ల శ్రీనివాస్ చేపట్టిన రిలేదీక్షకు ఇల్లందు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..ఇల్లందు ప్రాంతానికి రైల్వేసేవలు ఎంతో కీలకమని, రైల్వేరవాణా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇల్లందు ప్రాంత అభివృద్ధి, ప్రజలరవాణా సౌకర్యం, వ్యాపార కార్యకలాపాల విస్తరణకు రైల్వేసేవల పునరుద్ధరణ అత్యవసరమని భద్రాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ పేర్కొ



న్నారు. కంచర్ల శ్రీనివాస్ చేపట్టిన రిలేదీక్షకు బీఆర్ఎస్ ఇల్లందు తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, ఇల్లందు రైల్వే పునరుద్ధరణ కోసం ప్రజల పక్షాన తమవంతు పోరాటం కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. రైల్వేశాఖ, కేంద్రప్రభుత్వం స్పందించి ఇల్లందు రైల్వేసేవలను వెంటనే పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశా



రు. ఇల్లందు రైల్వే పునరుద్ధరణ కోసం జరుగుతున్న ఈఉద్యమానికి ప్రజలు, ప్రజాసంఘాలు, అన్ని రాజకీయ పక్షాలు మద్దతుగా నిలవాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు 51శాతం ఫిట్మెంట్తో పీఆర్సీని తక్షణమే అమలు చేయాలి

-టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి

కామారెడ్డి, ఆగస్టు 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఉద్యోగులకు 51 శాతం ఫిట్మెంట్తో రావాల్సిన పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలోని టీఎన్జీవోస్ భవన్లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు, రిటైర్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని కోరారు. ఉద్యోగులకు అత్యంత అవసరమైన హెల్త్ కార్డులను మంజూరు చేసి ఉద్యోగులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ఉద్యోగుల పాలిట పెనుశాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్



చేశారు. సమావేశంలో ఎజెండా అంశాలన్నింటినీ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జెండా, కండువాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్, సహాధ్యక్షుడు చక్రధర్, కోశాధికారి దేవరాజు, ఉపాధ్యక్షులు జె.శ్రవణ్ కుమార్, రాజ్యలక్ష్మి, జాయింట్ సెక్రెటరీలు రమణ కుమార్, రాజారెడ్డి, రాజమణి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్.సంతోష్ కుమార్, పబ్లిసిటీ సెక్రెటరీ రాజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు, ఆయా డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి కరీంనగర్లో సీపీ ఆకస్మిక తనిఖీలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 23 కరీంనగర్

నగరంలో శాంతిభద్ర పరిస్థితి పర్యవేక్షించేందకు కమిషనర్ గౌస్ ఆలం శనివారం అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించారు రాజీవ్ చౌక్, శనివారం మార్కెట్, తెలంగాణ చౌకు తో పాటు, బైపాస్ రోడ్డులోని దాబా ప్రాంతాలను సందర్శించి నైట్ పెట్రోలింగ్ తీరును పరిశీలించారు వీధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది అక్రమంగా ఉన్నారా రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు వాహనాల కదలికలపై నిగా ఎలా ఉందని పలు అంశాలను సిపి స్వయంగా పరిశీలించారు నిర్దేశిత సమయం ముగిసిన తర్వాత కూడా కొనసాగుతున్న హోటల్స్, డాబాలు, టి, పాన్



షాప్ యజమానులతో మాట్లాడి సమయపాలన పాటించాలని సూచించారు నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు అనుమతించిన సమయం దాటిన తర్వాత కూడా షాపులు నిర్వహిస్తున్న వారికి నోటీసులు జారీ చేయాలని స్థానిక పోలీస్ అధికారులను ఆదేశించారు రాత్రివేళలో అసాంఘిక కార్యకలాపాలకు రావు లేకుండా నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు ప్రజలకు భద్రతా భావన కల్పించడంతోపాటు శాంతిభద్రతలను కాపాడేందుకు నైట్ పెట్రోలింగ్ మరింత పరిశ్రమ చేయాలని అధికారులను ఆదేశించారు సమస్యత్మక ప్రాంతాల్లో నిరంతర గస్తీ నిర్వహించాలని సూచించారు ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజ్యలేకుండా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని సిపి గౌస్ ఆలం గారు తెలిపారు

# అన్నాభావు సాఠే ఆశయాల సాధనకు పాటు పడాలి

తానూర్:23ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండలంలోని ఉమ్రి గ్రామంలో అన్నా భావు సాఠే(106)జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.సాఠే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి,హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నాభావు సాఠే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. తన రచనలు, సాహిత్యం ద్వారా సామాజిక చైతన్యాన్ని రగిలించిన మహనీయుడని తెలియజేశారు ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి



కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, సర్పంచ్ మారొతి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న, మాజీ ఆత్మ చైర్మన్ పోత రెడ్డి, మాజీ



జడ్పీటీసీ ఉత్తం భలేరావు, గైక్వాడ్ గంగాధర్,కొత్తూరు శంకర్,వికాస్ పాటిల్, సాయిచంద్, పూజారి లక్ష్మణ్, గోణేకర్ శంకర్, గైక్వాడ్ సాయినాథ్, మరియు గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యమే ప్రాధాన్యం.. భీమేశ్వర స్వామి ఆలయంలో ఈవో ప్రత్యేక పర్యవేక్షణ







వేములవాడ, ఆగస్టు,23, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులతో కిటకిటలాడింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి ఆలయ ప్రాంగణంలోని వివిధ ప్రాంతాలను స్వయంగా పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆలయ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఆలయంలో ఎల్లప్పుడూ పారిశుభ్రతను కాపాడాలని, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ భక్తుల వద్ద డబ్బులు అడగకూడదని, తీసుకోకూడదని స్పష్టం చేశారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా సహకరించాలని సూచించారు. ఎస్పీఎఫ్ సిబ్బంది, హోంగార్డులకు కూడా ఈవో ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో మొబైల్ ఫోన్లతో ఫోటోలు, వీడియోలు తీయకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎగ్జిట్ (నిష్క్రమణ) మార్గం ద్వారా ఎవరినీ ఆలయంలోకి అనుమతించరాదని సూచించారు. అలాగే ఆలయంలో ఎవరైనా భక్తుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేయడం లేదా భక్తులకు ఇబ్బందులు కలిగించడం వంటి ఘటనలు గుర్తిస్తే వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈవో ఎల్. రమాదేవి క్యూ లైన్లలో ఉన్న భక్తులను స్వయంగా కలిసి, వారికి ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా, మరిన్ని సౌకర్యాలు అవసరమా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం లడ్డూ ప్రసాదం విక్రయ కౌంటర్‌ను కూడా సందర్శించి సేవల నిర్వహణను పరిశీలించారు. ఆలయంలోని వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ భక్తులకు అందుతున్న సేవలను సమీక్షించి, అవసరమైన సూచనలు చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 23 కరీంనగర్

తెలంగాణ రాష్ట్ర సాధనకు నిజాయితీగా స్వతంత్రంగా పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించాలని తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర సాధన రాజకీయ ప్రలోభాలకు లొంగకొండ స్వతంత్రంగా ప్రజల తరఫున తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడు తున్న నిజమైన ఉద్యమకారులను గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై



ఉందన్నారు ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధంలేని వ్యక్తులను కాకుండా ఉద్యమ సమయంలో ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిజంగా పోరాడిన వారిని పారదర్శకమైన విధానంలో గుర్తించాలని కోరారు ఉద్యమకారుల గుర్తింపులో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా వారి ఉద్యమ ప్రస్థానానికి సంబంధించిన ఆధారాలను పరిశీలించి న్యాయబద్ధంగా గుర్తింపు ఇవ్వాలని తెలిపారు తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వాన్ని కోరారు

# తానూర్ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.21.77లక్షలు మంజూరు

తానూర్:23ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ,,21.77 లక్షల నిధులు మంజూరు కాపీని ఆదివారం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ముదిరాజ్ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ముదిరాజ్ సోదరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరుగుతుంది అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుగంధ మాధవరావు పాటిల్, మాజీ జెడ్పిటిసి ఉత్తం భలే రావు, జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న, పిఎసిఎస్ చైర్మన్ నారాయణరావు పాటిల్,



నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# అమ్మ వనదుర్గమ్మ శరణు.. శరణు

-భక్తిశ్రద్ధలతో ఏడుపాయలకు పోటెత్తిన భక్తులు

-భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం



పాపన్నపేట, ఆగస్టు 23:(తెలంగాణ పత్రిక)



తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరొందిన ఏడుపాయల శ్రీ వనదుర్గా మాత ఆలయం ఆదివాదరం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఏడుపాయలకు తరలివచ్చారు. మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయ ప్రాంగణంలోని క్యూ లైన్లలో బారులు తీరారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆలయానికి భక్తుల రద్దీ మరింత పెరిగింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సంతానం కోసం ఎదురుచూస్తున్న పలువురు దంపతులు సంతాన గుండంలో స్నానాలు ఆచరించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాటు చేశారు. రద్దీని నియంత్రిస్తూ భక్తులు ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు చేపట్టారు. ఆలయ పూజారులు పార్తివ శర్మ, శంకర శర్మ భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో నిరంతరం పర్యవేక్షిస్తూ భక్తులకు భద్రత కల్పించారు.

# ఆటో, ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికుల రాష్ట్ర బందుకు సిఐటియు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు

-సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్



కామారెడ్డి ,ఆగస్టు 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆటో , రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆగస్టు 24న జరిగే రాష్ట్రవ్యాప్త ఆటో ట్రాన్స్పోర్ట్ రంగ బందుకు సిఐటియు కామారెడ్డి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలియజేశారు కామారెడ్డి జిల్లాలో ఆటో ట్రాన్స్పోర్ట్ అనే కార్మికులు అందరూ ఈ బందులో పాల్గొని బందును జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆటో మరియు ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ఆర్థిక, ఉపాధి మరియు సంక్షేమ విషయాల్లో ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, రవాణా రంగ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలు చేయాలని, ఆటో , రవాణా రంగ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని, నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని, టోల్గేట్స్ ధరలు తగ్గించాలని తదితర డిమాండ్స్ తో ఈ బందు జరగబోతుందని ఆయన తెలియజేశారు. ఈ బందులో అన్ని రవాణా రంగ కార్మికులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఘనంగా కాటమయ్య పండుగ నిర్వహించుకున్న గుడివాడ గౌడ కుటుంబాలు

**-ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ చీఫ్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



తెలంగాణ పత్రిక, నకిరేకల్, ఆగస్టు 23

నకిరేకల్ నియోజకవర్గం, గుడివాడ గ్రామం లో ఘనంగా కాటమయ్య పండుగను గౌడ కుటుంబం లు గత నాలుగు రోజుల నుండి ప్రారంభించుకొని పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. తమ కుల దైవం అయినటువంటి కాటమయ్య పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందని గౌడ కుల పెద్దలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ వేముల వీరేశం రావటం జరిగింది. గౌడ సోదరులు ఎమ్మెల్యే వీరేశం కు ఘన స్వాగతం పలకడం జరిగింది. కాటమయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని దేవుని కోరుకోవడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలపై బీజేపీ పోరాటానికి మద్దతు

**-బొంరాస్ పేట్ లో 24న సంఘీభావ కార్యక్రమం**




కొడంగల్/బొంరాస్ పేట్ ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక):

ఫీజు బకాయిల సమస్యపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు గారు చేపడుతున్న రెండు రోజుల నిరాహార దీక్షకు మద్దతు తెలపాలని బొంరాస్ పేట్ మండల బీజేపీ శాఖ నిర్ణయించింది. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు బొంరాస్ పేట్ లో నిర్వహించే సంఘీభావ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రాష్ట్ర అధ్యక్షుడి దీక్షకు మద్దతు తెలపాలని మండల అధ్యక్షుడు ఉప్పరి జగదీశ్వర్ సాగర్ కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అర్థవంతమైన జీవితాన్ని గడపడానికి పంచమసూత్రాలు

**-లెక్చరర్ వైద్యఉమా శేషారావు**

కామారెడ్డి ,ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇతరులకు సహాయపడే అవకాశాన్ని ఎప్పుడూ నాశనం చేయవద్దు. మనం చేసే కర్మలకు ఒక అదృశ్య ఫలితం ఉంది– ఇతరులకు సహాయం అనే కర్మ ద్వారా సృష్టించబడిన పుణ్యం అదృష్టంగా మారుతుంది . అదృష్టం అంటే కనపడనిది – మనం కూడబెట్టుకున్న పుణ్యం అదృష్టంగా మారుతుంది. మనం కఠినమైన పదాలు వాడకుండా ఉండాలి. ఇతరుల గురించి ఎప్పుడూ చెడుగా మాట్లాడకండి. మన మనసు మనం వాడే పదాలతో భావనలు తయారు చేస్తుంది. మనం బుద్ధి ద్వారా మన వాక్కును శుద్ధి పరచి ఎప్పుడూ మంచిమాత్రమే మాట్లాడుతుంటే మన మనస్సు కూడా నిర్మలంగా ఉంటుంది. మంత్రాన్ని జపించడం, ఒక్క రోజు కూడా తప్పకుండా చూసుకోండి. ఈ రోజువారీ పద్ధతులు ప్రతిరోజూ మనస్సులో పేరుకుపోయిన మలినాలను తొలగిస్తాయి. మీలో ఉత్సాహం , శాంతిని కూడా నింపుతాయి. సత్సంగంలో కనీసం కొంత సమయం గడపడానికి ప్రయత్నించండి. ప్రవచనాలు వినడం మంచి విషయాలు తెలుసుకోవడం ఇలాంటి విషయాలు సత్సంగం యొక్క ఆదర్శ రూపాలు. ఉత్తేజకరమైన ఆధ్యాత్మిక పుస్తకాలను చదవడానికి కూడా సమయాన్ని వినియోగించ వచ్చు. ప్రతిరోజూ మనస్సు యొక్క స్వచ్ఛత , మంచి చర్యలను చేయగల శక్తి కోసం దేవునికి హృదయపూర్వకంగా ప్రార్థించండి. ఆధ్యాత్మిక పురోగతి సాధించడం అత్యావశ్యకం ఇందుకోసం వినయం మరియు భక్తి ఖచ్చితంగా అవసరం. మనం వినయంగా ఉండటానికి ప్రతిజ్ఞ చేయాలి. వినయం భక్తికి తొలి మెట్టు విశ్వాసం భక్తికి మలి మెట్టు .

# రైతుల సంక్షేమం కోసం సమృద్ధిగా వర్షాలు కురవాలి

**-ముత్యాల నల్ల పోచమ్మ తల్లిని ప్రార్థించిన మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి**

నంగునూరు, ఆగస్టు 23(తెలంగాణ పత్రిక):

రైతుల సంక్షేమం, రాష్ట్ర వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు పుష్కలంగా పండాలని సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి ఆకాంక్షించారు. ఆదివారం నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో గ్రామస్తులు నూతనంగా నిర్మించిన ముత్యాల నల్ల పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం సమృద్ధిగా వర్షాలు కురవాలని, చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండి సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ముత్యాల నల్ల పోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణలో ప్రతి రైతు కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. "తెలంగాణ రైతన్నల కష్టమే మన కష్టం. రైతు పంట పండితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. ఈ వానాకాలంలో రైతులు ఎంతో ఆశతో పంటలు సాగు చేస్తున్నారు. వారికి అవసరమైన



సమయంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలి. ప్రతి రైతు ఇంట సంతోషం వెల్లివిరియాలన్నదే మా ఆకాంక్ష" అని యాదగిరి అన్నారు.

**రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి**

వర్షాల విషయంలో రైతుల్లో ఆందోళన నెలకొన్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మహావరుణ యాగం నిర్వహించడం ఆధ్యాత్మిక విశ్వాసంతో పాటు రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోందని దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలకు, సాగునీటి వనరులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందన్నారు.

**చెరువులు, ప్రాజెక్టులు నిండాలి**

సమృద్ధిగా వర్షాలు కురిస్తే చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండడంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయని ఆయన అన్నారు. తద్వారా రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చి పంటలు పుష్కలంగా పండుతాయని పేర్కొన్నారు. రైతు ఆర్థికంగా బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. రైతులకు అండగా నిలిచేందుకు వ్యవసాయ శాఖ ద్వారా పంటల ప్రణాళిక, ప్రత్యామ్నాయ పంటలు, నీటి వినియోగం తదితర అంశాలపై అవసరమైన సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు.

**రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది**

"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రైతు బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది. రైతు పంటకు ప్రకృతి సహకరించాలి. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సమృద్ధిగా నీరు అందాలి. ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండాలి" అని దేవులపల్లి యాదగిరి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాకాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనగందుల యాదగిరి, రాగుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ఠ, బోనాల వేడుకకు రూ.25 వేల విరాళం

**-గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సహాయం**

నంగునూరు, ఆగస్టు 23(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రూ. 25,000ల ఆర్థిక సహాయాన్ని అందించింది. సంఘం ప్రతినిధులు ఉత్సవ నిర్వాహకులకు ఆదివారం ఈ మొత్తాన్ని అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. బోనాల కార్యక్రమంలో గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి ఆధ్యాత్మిక,



సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయని సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు.

**గ్రామ అభివృద్ధికి అండగా ఉంటాం**

గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తుందని సంఘ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామంలో చేపట్టే అభివృద్ధి, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు కొనసాగిస్తామని స్పష్టం



చేశారు. ముత్యాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, బోనాల ఉత్సవాలు భక్తుల కోలాహలం, మంగళ వాయిద్యాలు, ప్రత్యేక పూజల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను మరింత పెంపొందించింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలి

**-యువపారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి**

నంగునూరు, ఆగస్టు 23(తెలంగాణ పత్రిక):

ముత్యాల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో సిద్ధిపేట నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వరరెడ్డి ఆకాంక్షించారు. సిద్ధిపేట నంగునూరు మండలం మగ్దుంపూర్ నిర్వహించిన శ్రీ బీరప్ప బోనాల పండుగ, శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి వంగ రాజేశ్వర్ రెడ్డి ఆదివారం హాజరై అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని, ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషాలు వెల్లివిరియాలని ప్రార్థించినట్లు తెలిపారు.

**భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు**

బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక



పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి అమ్మవారిని కొలిచారు. ముత్యాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

**సంప్రదాయాలు ఐక్యతకు ప్రతీక**

ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను పరిరక్షించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని వంగ రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బోనాలు, గ్రామ దేవతల ఉత్సవాలు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యత,



సోదరభావం, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. గ్రామంలో ముత్యాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులు, కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, కురుమ సంఘం సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. భక్తుల సందడితో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# స్పెల్ బి జాతీయస్థాయి పోటీల్లో శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు

**-జాతీయస్థాయిలో తృతీయ బహుమతి..**

పాపన్నపేట, ఆగస్టు 23:(తెలంగాణ పత్రిక)

స్పెల్ బి జాతీయ స్థాయి పరీక్షలు శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచి తృతీయ స్థాయి బహుమతిని కైవసం చేసుకున్నారు... ఆదివారం నాడు హైదరాబాదులో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి స్పెల్ బి పోటీ పరీక్షలు నిర్వహించారు.. గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు. తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో ఈ. అక్షిత్. శ్రేష్టక్షర, మనోహర్ లు పాల్గొన్నారు.. వీరిలో మూడు రౌండ్ ల లో ప్రతిభ కనబరిచి శ్రేష్టక్షర తృతీయ బహుమతి సాధించింది..







మిగతా ఇద్దరు రెండు రౌండ్ లలో ప్రతిభ కనబరిచారు.. జాతీయస్థాయిలో తృతీయ బహుమతి సాధించడంతో పాఠశాల కరస్పాండెంట్ లు నిటలాక్షప్ప. సుమన్. ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా. పాఠశాల ఉపాధ్యాయ బృంద 0 వారిని అభినందించారు....

# గ్రామశ్రీ సేవ వైద్య శిబిరానికి అనూహ్యస్పందన

-520 మంది రోగులకు వైద్య చికిత్సలు
-వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ బర్ల మధుకర్

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 23.





కోటగిరి వివేకానంద పాఠశాలలో శ్రీ రామకృష్ణ మఠం హైదరాబాద్ గ్రామ శ్రీ వైద్య సేవలో భాగంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి కోటగిరి వారు నిర్వహించిన వైద్య శిబిరంలో 528మంది రోగులకు ప్రత్యేక వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందజేశారు, ఈ కార్యక్రమంలో వైద్యులు కార్డియాలజీ డాక్టర్ సుజని కిమ్స్ కొండాపూర్, డాక్టర్ దిలీప్ కుమార్ ఎండి జనరల్ మెడిసిన్ నిజామాబాద్, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రమ్య జనరల్ ఫిజీషియన్, ఈఎన్టి బృందం, డాక్టర్ జంకార్ ఎండి, దంత వైద్యులు డాక్టర్ శీను నాయక్, ఫిజియోథెరపీ డాక్టర్ మహేష్, లైన్స్ డాక్టర్ అజయ్ కుమార్ రక్తహీనతకు సంబంధించిన వైద్యులు పాల్గొన్నారు, కార్డియాలజీ 58, కంటి పరీక్షలు 120, ఈఎన్టి 43, జనరల్ 97, ఫిజియోథెరపీ 50, దంత, పరీక్షలు 40 , రక్తహీనత 120 మొత్తం 528 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బర్ల మధుకర్, కోనేరు శశాంక్ ,రామకృష్ణ మఠం దోమలగూడ గ్రామ శ్రీ సేవలో భాగంగా కోఆర్డినేటర్ వేణు, కోటగిరి రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు గోగినేని శివ శ్రీనివాస్, సభ్యులు హనుమంతరావు, నితిన్ చంద్ర, తోట శ్రీకాంత్, గదరాస్ గంగాధర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# యువతకు మన సంస్కృతిని చాటుతున్న అడుగుల భజన

బొంరాస్ పేట్, చౌదర్‌పల్లి ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక):



ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలి, పాశ్చాత్య సంస్కృతి ప్రభావం మధ్య మన పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చౌదర్‌పల్లి గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో నిర్వహించిన అడుగుల భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. భజన మండలి నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తిగీతాలు ఆలపిస్తూ, అడుగుల భజన చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. భజనలో పాల్గొన్న యువత సంప్రదాయ పద్ధతిలో భక్తిని చాటడం ఆకట్టుకుంది. నేటి యువతలో ఆధ్యాత్మికత, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని నిర్వాహకులు తెలిపారు. భజనల ద్వారా కేవలం భక్తి భావన మాత్రమే కాకుండా క్రమశిక్షణ, ఐక్యత, సోదరభావం, సమాజం పట్ల బాధ్యత వంటి విలువలు పెంపొందుతాయని అన్నారు. పూర్వకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో భజనలకు ఎంతో ప్రాధాన్యం ఉండేదని, పెద్దలు పాటించిన ఆచారాలు, సంప్రదాయాలను నేటి తరం కూడా కొనసాగించాలని గ్రామస్థులు కోరారు. మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాల ప్రభావంతో యువత సంప్రదాయాలకు దూరమవుతున్న తరుణంలో అడుగుల భజన వంటి కార్యక్రమాలు వారిని మన సంస్కృతికి దగ్గర చేస్తాయని పేర్కొన్నారు. యువతను భక్తి కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు భజన మండలి నిర్వాహకులు చేస్తున్న కృషిని గ్రామస్థులు అభినందించారు. గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

# శ్రీ నవదుర్గ సేవ సమితి నూతన కమిటీ ఎన్నిక

రాయికల్ మండల ఆగస్టు 23(తెలంగాణ పత్రిక ):





జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శ్రీ నవదుర్గ సేవ సమితి 25వ ( సిల్వర్ జూబ్లీ) ఉత్సవ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ నవదుర్గ సేవ సమితి అధ్యక్షుడుగా శ్రీరాములు సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా గొల్లవత్తిని కృష్ణభరత్, ప్రధాన కార్యదర్శి భూర్ల గోపి, కోశాధికారి మోర చైతన్య, ప్రచార కార్యదర్శి మ్యాకల భాను సంయుక్త కార్యదర్శులుగా జోపువార్ మధు,మానాల రాము, సంయుక్త కోశాధికారులు అనుమల్ల సాయికృష్ణ, గట్టు నవీన్, సంయుక్త ప్రచార కార్యదర్శులు, ఆకు నర్సయ్య,రేగొండ వంశీకృష్ణ, నరంశెట్టి మనోజ్, కట్టెకొల రాజుకుమార్, సుంటిగికర్ భరత్, వాసం ఫణిదర్,సిరిపురం రవి, సంగ రాము, వాసం అరుణ్, తోట అన్వేష్,రాడం ధనుంజజయ్, గౌరవ సలహాదారులు గట్టు వినయ్, ముంజ సుజిత్, మాచర్ల మారుతి, బొమ్మకంటి నవీన్, ఎలిగేటి ఆనంద్, సాంబార్ శ్రీధర్, సాంబార్ రంజిత్, రాచకొండ సురేష్, అంకం శ్రీకర్ లు మరియు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ ఈ సంవత్సరం సిల్వర్ జూబ్లీ కావున 25 వ సంవత్సర నవరాత్రులలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాలు అన్నీ కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలని నూతన కమిటీ నిర్ణయించింది.

# సెప్టెంబర్ 1, 2తేదీల్లో జరిగే పి.డీ.ఎస్.యూ శిక్షణ తరగతులను జయప్రదం చేయలి

మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 23:(తెలంగాణ పత్రిక):-



సెప్టెంబర్ 1, 2న నల్గొండలో జరిగే పి.డీ.ఎస్.యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పి.డీ.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్ అన్నారు. పి.డీ.ఎస్.యూ మిర్యాలగూడ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పి.డీ.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, సాగర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2న రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుపుతున్నామని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఎంపికైన విద్యార్థి ప్రతినిధులు, ప్రొఫెసర్లు, టీచర్లు, మేధావులు విద్యారంగ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొంటారని అన్నారు. ఈ రాష్ట్ర రాజకీయ శిక్షణ క్లాసులను జి.వెంకటేశ్వర్లు సీనియర్ అడ్వకేట్ ప్రారంభిస్తారని, పి.డీ.ఎస్.యూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జార్జి రెడ్డి మిత్రుడు బి ప్రదీప్, సాదినేని వెంకటేశ్వరరావు పి.డీ.ఎస్.యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఏ వినాయక్ రెడ్డి, అవినా పి.డీ.ఎస్.యూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, ఎం శ్రీనివాస్, పి.డీ.ఎస్.యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, జీడి సారయ్య భారత నాస్తిక సమాజం తదితరులు వివిధ అంశాలపై క్లాసులు బోధిస్తారన్నారు. ఈ సమాజం మానవీయ విలువలు పడిపోయి సంక్షోభంలో ఉందన్నారు. విద్యార్థులకు సామాజిక స్పృహ లేకపోవడం వల్ల అశ్లీల సాహిత్యం, గంజాయి మత్తు పదార్థాలకు డ్రగ్స్ కి అలవాటై ఉజ్వలమైన భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. వీటిని కట్టడి చేయాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు. మరోవైపు పాలకుల విద్యారంగ వ్యతిరేక విధానాలతోని విద్య సరుకుగా మారుతుంది అన్నారు. పేద విద్యార్థులు చదువుకునే పరిస్థితి నేడు లేదన్నారు. లక్షల రూపాయలు చెల్లిస్తేనే చదువు దొరికే దుస్థితి నేడు నెలకొంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యా కార్పొరేటీకరణకు పాల్పడుతుం దన్నారు. పేపర్ లీకేజీ అవినీతికి వ్యతిరేకంగా ఢిల్లీలో విద్యార్థులు విరోచిత పోరాటం వల్లనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది అన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో విద్యార్థి ఉద్యమాలు వెల్లువ లాగా వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైంద న్నారు. పదివేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ న్స్ స్కాలర్షిప్ లను విడుదల చేయలేదన్నారు. పాఠశాలల మూసివేతకు గురి చేస్తూ తీరని అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థు లు పోరాడుతుంటే కనీసం స్పందించకుండా పోలీసులను పెట్టి నిర్బంధం ప్రయోగిస్తుందన్నారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను అన్నింటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సామాజిక స్పృహ అందించడానికి, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడానికి ఉద్యమాలకు సన్నద్ధం చేయడానికి ఈ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని వీటిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోకేష్, గణేష్, రమేష్, నాగేష్, వెంకట్, ముజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విశాల్ వైద్యానికి చేయూతగా విశ్వశాంతి పూర్వ విద్యార్థులు



రాయికల్ మండల ఆగస్టు 23(తెలంగాణ పత్రిక ):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని విశ్వశాంతి హైస్కూల్‌లో 2000-2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ ఆప్యాయతను,సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఇటీవల గాయపడిన విశాల్ అనే యువకుడి వైద్య ఖర్చులకు అండగా నిలుస్తూ రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టకాలంలో ఉన్న వారికి తమ వంతు చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. స్నేహబంధంతో పాటు అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలనే స్ఫూర్తితో ఈ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తొగిటి గోపి, శ్రీ గద్దె రాజేష్, తీగుళ్ల గోపి, బెజ్జంకి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. వైద్య సహాయానికి పూర్వ విద్యార్థుల చేయూత అందించడం అభినందనీయమని ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ ప్రశంసించారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

ముధోల్:23ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి లవ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పైన రాత పూర్వకంగా వినతి అందిస్తే ఆయా శాఖల అధికారులు సమావేశంలో అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. దీంతో సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. వచ్చిన అర్జీలను పరిశీలించి అధికారులు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసేందుకు అందుబాటులో ఉంటారని అన్నారు.

# స్టేట్ లెవెల్ సైన్స్‌ఫేర్‌కి శిశు మందిర్ విద్యార్థులు



ముధోల్:23ఆగస్టు(తెలంగాణ పత్రిక)

శ్రీ సరస్వతి విద్యాపీఠం అదిలాబాద్ విభాగ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలోని ఆదర్శనగర్ శిశు మందిర్ పాఠశాలలో జరిగిన జోనల్ స్థాయి లెవె ల్ సైన్స్ ఫెయిర్ లో ముధోల్ శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నైపుణ్యాలను ప్రదర్శించి స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఆచార్యులు సారథి రాజు ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు. దీంతో ఈనెల 30, 31, సెప్టెంబర్ 01 తేదీన ముధోల్ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో జరిగే స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్ లో పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల సమితి ప్రబంధ కారిణి సభ్యులు, ఆచార్యులు విద్యార్థు లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్ లో ప్రథమ స్థానంలో నిలచి క్షేత్రస్థాయికి ఎంపీక కావాలని ఆకాంక్షించారు.

# 25 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్

కామారెడ్డి, ఆగస్టు 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చొరవతో బీటీ రోడ్డు నిర్మాణానికి మంజూరైన 25 లక్షల రూపాయల పనులనుఆదివారం దర్శన్ థియేటర్ నుండి రైల్వే గేట్ వరకు బీటీ రోడ్డు రహదారి అభివృద్ధి పనులను చైర్పర్సన్ ఆదివారం ప్రారంభించారు. షబ్బీర్ అలీ కి 48,41,18 వార్డ్ లోని దర్శన్ థియేటర్ నుండి రైల్వే గేట్ వరకు మెయిన్ రోడ్డు ఇబ్బందిగా ఉంది అని కౌన్సిలర్ కాళ్ళ రాజమణి గణేష్ 41వ వార్డ్ కౌన్సిలర్ వినిపించడంతో వెంటనే స్పందించి తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు చెప్పి 25 లక్షలతో వర్క్ శాంక్షన్ చేపించి ఈరోజు చైర్మన్ ఇపా ఉమా రాణి శ్రీనివాస్ తో కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రారంభించడం జరిగింది

# కామారెడ్డి పట్టణంలో కూరగాయల రైతులకు తప్పని కష్టాలు

కామారెడ్డి, ఆగస్టు 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కూరగాయల రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఇంటినుంచి తెచ్చిన కూరగాయలు మార్కెట్లో అమ్ముడు పోయే వరకు నమ్మకం లేకుండా పోయింది. ఏదో ఒక రూపంలో వారు నష్టపోతూనే ఉన్నారు. కామారెడ్డి పట్టణంలో ఆదివారం సాయంత్రం ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. ప్రభుత్వ ఆస్పత్రి నుంచి సుభాష్ రోడ్డు, జయప్రకాష్ నారాయణ్ విగ్రహం వరకు రైతులు కూరగాయలు రోడ్లపై పెట్టుకొని విక్రయిస్తున్నారు. వర్షం కారణంగా రైతులు కూరగాయలను రోడ్లపై వదిలేసి షాపుల చూరు కింద నిలబడి దీనంగా చూస్తు ఉండిపోయారు. జనాలు కూడా రాకపోవడంతో రోడ్డుపై ఉన్న కూరగాయలు వర్షానికి తడిసిపోయాయి. కూరగాయలు విక్రయాలు జరగక రైతులు ఆందోళనకు గురయ్యారు. అతి తక్కువ ధరకు మిగిలిన కూరగాయలు అమ్ముకుని ఇంటికి వెళ్లడానికి ప్రయత్నించారు. వర్షంలో నుంచి కూరగాయల గంపలను షాపుల మడిగెల పైకి తీసుకుని వెళ్ళడానికి అష్టకష్టాలు పడ్డారు. మరోవైపు ప్రతిరోజు ఒక్కో రకం కూరగాయలకు రూ.10 చొప్పున ఉండే తైబజార్ పన్ను ఆదివారం ఒక్కో రకానికి రూ.20 చొప్పున వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతులు లేకున్నా రోడ్లపై కూరగాయలు విక్రయిస్తూ నష్టపోతున్న తమకు నిలువ నీడ కల్పించాలని రైతులు కోరుతున్నారు.

# ఖర్గే ని అవమానించడం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు అవమానం

-అంతారం నరేష్ కుమార్



రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 23 తెలంగాణ పత్రిక.

భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ని అవమానించేలా జరిగిన ఘటనను జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీఅంతారం నరేష్ కుమార్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు . ప్రజాస్వామ్య దేశంలో ఒక ప్రజా ప్రతినిధి పట్ల ఇలాంటి వివక్షాపూరిత చర్యలకు ఎలాంటి స్థానం ఉండకూడదన్నారు. మల్లికార్జున ఖర్గే దేశానికి సేవలందిస్తున్న సీనియర్ నాయకుడని, ఆయనను కించపరిచే విధంగా వ్యవహరించడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాదు---సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం వంటి భారత రాజ్యాంగ ప్రాథమిక విలువలను అవమానించడమేనన్నారు. దేశంలో కులం, మతం, ప్రాంతం అనే తేడాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన గౌరవం ఉండాలన్నారు. అంటరానితనం, కుల వివక్ష వంటి ఆలోచనలను రాజ్యాంగం స్పష్టంగా తిరస్కరించిందని అలాంటి భావజాలాన్ని ప్రోత్సహించే చర్యలను ప్రతి ప్రజాస్వామ్యవాది ఖండించాలని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకత్వం కుల వివక్షకు వ్యతిరేకమైతే, ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రజలకు స్పష్టమైన సందేశం ఇవ్వాలన్నారు . రాజకీయ భేదాలు ఉండవచ్చు కానీ వ్యక్తిగత గౌరవం, రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని తెలిపారు. “వ్యక్తులు మారవచ్చు... ప్రభుత్వాలు మారవచ్చు... కానీ రాజ్యాంగ విలువలు, సమానత్వం ప్రజాస్వామ్య గౌరవం ఎప్పటికీ నిలవాలి.”అని తెలిపారు. అంతారం నరేష్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ,

# ఖాకీ డ్రెస్సులోనూ సాహసాల వీరుడు

కామారెడ్డి ,ఆగస్టు 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కష్టాలు ఎవరికైనా ఎదురుకావచ్చు, కానీ చదువు పై శ్రద్ధ, పట్టుదల ఉంటే ఏ స్థాయికైనా ఎదగవచ్చు అని నిరూపించారు. సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ పెద్దపెద్ద కార్పొరేట్ విద్యాసంస్థల్లో కాకుండా, ఒక సాధారణ ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాలలోనే తమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన ఆయన సమాజంలో ఎందరికో ఆదర్శంగా నిలుస్తూ 2004లో ఎస్సై ఉద్యోగాన్ని సాధించారు. విధి నిర్వహణలో నిబద్ధతను ఏనాడూ విస్మరించని ఆయన, అటు పోలీస్ శాఖలో చక్కటి ప్రతిభ కనబరుస్తూ సీఐగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్




ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, మరోవైపు తనలోని సాహస భావనకు పదును పెట్టారు. పోలీసులు అంటే కేవలం శాంతిభద్రతల పరిరక్షణే కాదని నిరూపిస్తూ, బైక్‌పై హిమాలయాలను జయించి గిన్నిస్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుని మన జిల్లా కీర్తిని నూతన శిఖరాలకు చేర్చారు.

**అత్యంత ఎత్తైన పాస్‌పై త్రివర్ణ పతాకం**

హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలీ నుంచి ఆగస్టు 13న ప్రారంభమైన ఈ సాహస యాత్ర కేవలం ఏడు రోజుల్లోనే ఆగస్టు 19న విజయవంతంగా ముగిసింది. లడఖ్ ప్రాంతంలో సుమారు 2,100 కిలోమీటర్ల దూరం ప్రయాణించి, మోటార్ సైకిల్‌పై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వత రహదారిగా పేరున్న ఉమ్లింగ్ లా 19,024అడుగుల ఎత్తైన పాస్‌ను ఆయన అధిరోహించారు. గతుకుల రహదారులు, ఎత్తైన పర్వతాలు, ఉప్పొంగే నదులు, ఒక్క అడుగు ఒక్కో సవాల్.. ఏ మాత్రం ఏమరపాటు అయినా ప్రాణాలు కోల్పోయే లోయలను దాటుకుంటూ ఆయన పాంగాంగ్ త్సో చేరుకున్నారు.

# మిర్యాలగూడలో బీఆర్‌టీయూ రైస్ మిల్ ఆపరేటర్స్ నూతన కమిటీ ఎన్నిక

లిమిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 23:
(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక బీఆర్ యాస్ కార్యాలయంలో బీఆర్‌టీయూ రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుండిగల్ అంజయ్య మాట్లాడుతూ రైస్ మిల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్‌టీయూ నిరంతరం పనిచేస్తోందన్నారు. కార్మికులకు జీతాలు, బోనస్‌లు పెంచడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడంలో బీఆర్‌టీయూ ముందుండి పోరాడుతోందని తెలిపారు. బీఆర్‌టీయూ పట్టణ అధ్యక్షులు ఐల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా పనిచేసి తమ సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికుల డిమాండ్ల సాధన కోసం ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. పట్టణంలోని రైస్ మిల్ డ్రైవర్లకు ఎలాంటి సమస్య వచ్చినా బీఆర్‌టీయూ కార్మిక




సంఘం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్‌టీయూ రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా నల్లమోతు సిద్ధార్థ అధ్యక్షులుగా పట్టం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ పాషా, కోశాధికారిగా వెలగపూడి వెంకటరావు, ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కులుకుల దశరథ, జమ్మి గుంపుల సుధాకర్, భీమిరెడ్డి వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఎస్కే గౌస్, ఎం. భూపతిరావు, జి. ఈశ్వరరావు. ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కులుకుల సైదులు, భారీ అశోక్, ఎం నాగరాజు, పులి కరుణాకర్, కంపసాటి నాగరాజు ఎన్నికయ్యారు. మొత్తం 31 మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేస్తుందని నాయకులు తెలిపారు.

# పని మనుషులుగా మారిన బీసీ గురుకుల విద్యార్థినీలు

-ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని నల్గొండ జిల్లా ఆర్.సి.ఓ

మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 23:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్ లో వున్న దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాలల ను సందర్శించడం జరిగింది. అనంతరం మూడవత్ జగన్ నాయక్ మాట్లాడుతూ బిసి బాలికల గురుకుల పాఠశాల గేటు వద్దకు పోయే సరికి టేబుల్ బయట వేసి సుమారు 30మంది విద్యార్థినీ లతో చాపాతీలు చేయించడం జరిగింది. బిసి విద్యార్థినిలు ఉన్నత చదువులకు కోసం తల్లిదండ్రులు గురుకుల పాఠశాలలో వుంచి చదివిస్తుంటే మా పిల్లలు గురుకుల పాఠశాలలో బాగా చుదువుకుంటున్నారని అనుకుంటున్నా విద్యార్థులు తల్లి దండ్రులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. ప్రతి ఆదివారం ఒక్కోక్క తరగతి విద్యార్థులు పూరిలకోసం చపాతి లు చేయాల్సిందే .అంటే ఆ బిసి బాలికల గురుకుల పాఠశాలలో సుమారు 500మంది విద్యార్థులకు సరిపడా పూరిలు చేయాలి. బిసి బాలికల గురుకుల





పాఠశాల ప్రిన్సిపాల్,బిసి గురుకులాల ఆర్ సి ఓ పిల్లలు అయితే ఇలానే చపాతిలు చేయిస్తారా అని డిమాండ్ చేయడం జరిగినది. చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులనూ హోటల్ లో పనిచేసే మాదిరిగా మార్చడం దుర్మార్గం అని తక్షణమే నల్లగొండ జిల్లా కలెక్టర్ స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ఈ గురుకుల పాఠశాలలో ఏదో ఒక సమస్యతో పత్రిక లలో వస్తున్న బిసి గురుకులాల సేక్రేటరీకీ, జిల్లా ఆర్ సి ఓ, కి విద్యార్థులు పట్ల వున్న చిత్త శుద్ధి అర్థం అవుతుందని అన్నారు. అదే విధంగా నాగార్జున కళాశాలలో వున్న బిసి బాలుర గురుకుల పాఠశాలలో ఆగష్టు 15కు లడ్డు ఇచ్చారని ఈరోజు విద్యార్థులకు ఉదయం టిఫిన్ పూరి బంద్ చేయడం జరిగింది. విద్యార్థులకు ఎందుకు పూరి పెట్టలేదని అడిగితే మెస్ ఛార్జీలు సరిపోవడం లేదని ఆర్ సి ఓ కి చెప్పితే ఈ ఆదివారం ఉదయం టిఫిన్ పూరి బంద్ చేయండి అని చెప్పారని చెప్పడం బాధాకరం అని అన్నారు. నల్లగోండ జిల్లా లో బిసి గురుకులాల్లో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా బిసి గురుకులాల ఆర్ సి ఓ ను వేంటనే తోలగించాలని లేని పక్షంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బలమైన సమరశీల పోరాటాలకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఝాన్సీ వెంకటేశ్వర్లు ధనలక్ష్మి పాల్గొన్నారు.

# అశ్వరావుపేటలో ఘనంగా వంగవీటి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణ

అశ్వరావుపేట: ఆగష్టు 22 తెలంగాణ పత్రిక

స్థానిక కాపు సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా, విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.

**హాజరైన ప్రముఖులు:**

ఎడవల్లి కృష్ణ: అంశం జిల్లా నాయకులు, పసుపులేటి వీరబాబు: లైబ్రరీ చైర్మన్, చిన్నంశెట్టి రంగారావు:



కాపు సంఘం మండల అధ్యక్షులు, భీమా శ్రీధర్: ప్రముఖ నాయకులు, కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ... సమాజ సేవలో, పేదల సంక్షేమంలో వంగవీటి మోహన రంగా అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# కౌలాస్ నాలాకు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

-వరద పరిస్థితిపై స్వయంగా పర్యవేక్షణ

కామారెడ్డి ,ఆగస్టు 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాకౌలాస్ నాలా ప్రాజెక్ట్‌లో నీటి మట్టం గరిష్ట స్థాయికి చేరువైందన్న సమాచారం తెలుసుకున్న జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు హుటాహుటిన హైదరాబాద్ నుంచి కౌలాస్ నాలా ప్రాజెక్ట్ వద్దకు చేరుకుని పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. ప్రజల భద్రతకు



ప్రాధాన్యతనిస్తూ అదనపు నీటిని కౌలాస్ నాలా వాగులోకి మళ్లించేలా అధికారులతో కలిసి వెంటనే చర్యలు చేపట్టారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు స్వయంగా రంగంలోకి దిగి ముందస్తు చర్యలు చేపట్టారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**రాయికల్ మండల ఆగస్టు 23( తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన మోర వందన అజయ్, మోర సొనీ విజయ్ నాగమణి రాజన్న మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై ఇండ్లను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హన్మండ్లు , పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి,నాయకులు గండ్ర అచ్యుతరావు, అల్లే పురుషోత్తం,మచ్చ శేఖర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం రాజేందర్ ,మండల కాంగ్రెస్



అధ్యక్షుడు రవీందర్ రావు ,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, మురళి,యూత్ నాయకులు రామ్మూర్తి రాజేష్ ,శివ ,జిల్లా పార్టీ ఉప అధ్యక్షులు ముఖీద్, డాక్టర్



.సుమన్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్

**రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 23 తెలంగాణ పత్రిక.**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ముందు వరుసలో ఉన్నట్లు చెప్పుకోవచ్చు . రాజకీయ నాయకులు అంటేనే పార్టీలు మారుతూ పదవులను చేపడుతూ ఉంటారు. కానీ నర్కుడ గ్రామానికి చెందిన గడ్డం శేఖర్ యాదవ్ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాను మోస్తూ కార్యకర్తగా గ్రామ ఉపసర్పంచ్ గా శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, ప్రస్తుతం నర్కుడ గ్రామ సర్పంచ్ గా తాను కొనసాగుతున్నారు. జిల్లాలో ఇంతటి అనుభవమున్న వ్యక్తి జిల్లా అధ్యక్ష పదవి చేపడితే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నాడు తొండుపల్లి మనస్వి గార్డెన్‌లో డీసీసీ జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో జిల్లా అబ్జర్వర్, కర్ణాటక ఎమ్మెల్సీ మోహన్ నిర్వహించిన సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి, పటేల్ రమేష్ రెడ్డి ,పీసీసీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరుల సమక్షంలో గడ్డం శేఖర్ యాదవ్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. పార్టీ తనకు జిల్లా అధ్యక్షుడిగా



అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, నాయకులు--కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అదేవిధంగా ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను సంక్షేమ పథకాలన్నిటిని కూడా ప్రజలలోకి తీసుకెళ్ళి పార్టీని మరింతగా రంగారెడ్డి జిల్లాలో పటిష్టం చేసి తన వంతు కృషి చేస్తానని శేఖర్ యాదవ్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కోసం పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న శేఖర్ యాదవ్‌కు జిల్లా అధ్యక్ష పదవి అవకాశం కల్పించాలని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నారు.ఈ కార్యక్రమం లో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,



కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ ను ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసిన ప్రభుత్వాలు

-తలలేని మొండెంలా ఎస్సీ కార్పొరేషన్
-1000 కోట్ల రూ. లు కేటాయించి కార్పొరేషన్ కు జీవంపోయాలి
-దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి
-కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు



**మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 23:(తెలంగాణ పత్రిక):-**

1974లో ఏర్పడిన ఎస్సీ కార్పొరేషన్ ను గత టిఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేశాయని అనేక మంది దళిత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ నేడు నిరుపయోగంగా మారిందని అది తలలేని మొండెంలా పడి ఉందని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారంగా ఎస్సీ కార్పొరేషన్ కు 1000 కోట్ల రూపాయలు కేటాయించి ఎస్సీ కార్పొరేషన్ కి జీవం పోయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడలో నిర్వహించిన కెవిపిఎస్ నియోజకవర్గస్థాయి సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు పెమడాల పర్శరాములు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాజీవ్ యువశక్తి పేరిట 16లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకున్నారని ఏ ఒక్కరికి రుణం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ బడ్జెట్ లేకపోవడంతో విడుదల కావడం లేదన్నారు గతంలో కేవలం రెండు రకాల పథకాలు మాత్రమే కేటాయించి దానిని నీరుగార్చారని చెప్పారు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలు దళిత నిరుద్యోగులకు ఉపాధి కల్పించిందన్నారు. గతంలో సుమారు 100 రకాల స్కీములు అమలు చేయబడ్డవని ప్రస్తుతం బడ్జెట్ లేమితో ఎస్సీ కార్పొరేషన్ విలవిలలాడుతుందని చెప్పారు. తక్షణమే 1000 కోట్ల రూపాయలు కేటాయించి ఎస్సీ కార్పొరేషన్ కు జీవం పోయాలన్నారు. దళితులకు సంస్కరణ చట్టం అనంతరం అసైన్డ్ భూములు కేటాయించారని ఆ భూములకు పట్టాలు లేకపోవడంతో అమ్మకం కొనుగోళ్లకు అవకాశం లేకుండా పోయిందన్నారు సేద్యం చేసుకోవడానికి అవకాశం లేదన్నారు ప్రభుత్వం రైతులకు రైతుబంధు రైతు బీమాలకు దళితులను అనర్హులుగా చేశారని చెప్పారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతు వేదికలు చెత్త డంపింగ్ యార్డుల పేరిట దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను బలవంతంగా లాక్కుందని విమర్శించారు చేవెళ్ల డిక్లరేషన్ లోనే రేవంత్ రెడ్డి సర్కార్ అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి సేద్యానికి అన్ని రకాల సబ్సిడీలతో కూడిన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు అసైన్డ్ భూముల పట్టాల కోసం అన్ని సామాజిక తరగతులను కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేర్పడతామని చెప్పారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసుల ఎక్స్ గ్రేషియోలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహితులకు రావాల్సిన పెండింగ్ ప్రోత్సాహకాలను వెంటనే విడుదల డిమాండ్ చేశారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితి ఏర్పడుతున్నందున దళితులు పేదలకు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య బొంగరాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి భరోసా

**(తెలంగాణ పత్రిక) ఆగస్ట్ 24 నల్గొండ:**

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దోతీగూడెం హేజీ ఫార్మా కంపెనీలో రియా క్టర్ పేలిన ఘటనలో దుర్మరణం చెందిన చెన్ను నాగిరెడ్డి కుటుంబానికి భరోసాగా ఉంటామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. నాగిరెడ్డి మృతి చెందిన విషయమై సమాచారం అందుకున్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఆదివారం పెద్దవూర మండలం చిన్న గూడెం గ్రామానికి చేరుకున్నారు. నాగిరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామ ర్శించారు. ఫార్మా కంపెనీ యాజమాన్యంతో పాటు... ప్రభుత్వ ఆఫీసర్లతో చర్చలు జరిపిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఫార్మా కంపెనీ రూ. 2.9 కోట్ల పరిహారం ఇచ్చేలా కృషి చేశారు. ఫార్మా కంపెనీలో చోటు చేసుకున్న ప్రమాదంలో చిన్న వయసులోనే నాగిరెడ్డి మృతి చెందడం బాధాకరమన్నారు. తనతో పాటు స్థానిక నేతలు బాధిత కుటుంబానికి నిరంతరం అందుబాటులో ఉండి అండగా ఉంటామని చెప్పారు. ఎమ్మెల్యే వెంట హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, పెద్దవూర మాజీ ఎంపీపీ చెన్ను అనురాధ



సుందర్ రెడ్డి, పెద్దగూడెం సర్పంచ్ పాశం రమణమ్మ కోటిరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లోజు శ్రీనివాస చారి తదితరులున్నారు.

# కరీంనగర్ జిల్లా స్థాయి సుబ్రతో ముఖర్జీ ఫుట్బాల్ పోటీలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 23 కరీంనగర్**

జిల్లాస్థాయి సుబ్రతో ముఖర్జీ బాలుర ఫుట్బాల్ పోటీలను సోమవారం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. అండర్ 17 బాలుర విభాగంలో ఈ పోటీలను జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహించనున్నామని జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఎల్ బస్నీలాల్ తెలిపారు. జిల్లాస్థాయిలో విజేతగా నిలిచే జట్టు రాష్ట్రస్థాయి పోటీలలో కరీంనగర్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనుటకు ఆసక్తిగల పాఠశాలల జట్లు ప్రధానోపాధ్యాయులు ధ్రువీకరించిన స్టడీ సర్టిఫికెట్ తో పాటు ఆధార్ కార్డుతో మధ్యాహ్నం 2 గంటలకు స్టేడియంలో నిర్వహణ కార్యదర్శి కి రిపోర్ట్ చేయాలని ఆయన కోరారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 23**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తాఫానగర్ గ్రామానికి చెందిన చిలుక లింగం (50)అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం సాయంత్రం వెలుగు చూసింది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు మృతునికి ఇద్దరు పిల్లలు కూతురు, కుమారుడు కాగా కూతురు వివాహానికి అప్పలతో పాటు కుమరుడు సైతం పని లేక తిరగడంతో, చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపానికి గురై ఆదివారం రోజున సాయంత్రం సమయంలో గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మ చేసుకున్నట్లుగా తెలిపారు. మృతుని భార్య దేవవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు

# నట్టచలం కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన అడువాల జ్యోతి లక్ష్మణ్



**తెలంగాణ పత్రిక ఆగస్టు 23 జగిత్యాల జిల్లా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా టిఆర్ నగర్ పదో వార్డ్ నాయకులు నట్ట విగ్నేష్ తండ్రి నక్క చలం కృష్ణ అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడవాల జ్యోతి లక్ష్మణ్ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జెల్ల రవీందర్ పదో వార్డ్ కౌన్సిలర్ షేక్ చాంద్ పాషా చింటూ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## హర్మూజ్ జలసంధి మాదే... మ్యాప్‌ను పోస్ట్ చేసిన ట్రంప్

అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని 'అమెరికా కొత్త భూభాగం'గా అభివర్ణిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా చూపిస్తున్న ఒక మ్యాప్‌ను ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఆదివారం మరోసారి పోస్ట్ చేశారు. ఇరాన్‌పై కఠినమైన ఆంక్షలు విధించేందుకు అమెరికా సిద్ధమవుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుం.గతంలోనూ ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. సౌత్ కరోలినాలో జరిగిన ఓ ర్యాలీలో మాట్లాడుతూ "నేను హర్మూజ్ జలసంధిని ప్రస్తుతం అమెరికా భూభాగంగానే చూస్తున్నాను" అని స్పష్టం చేశారు. ఇరాన్ నౌకలు, ఓడరేవులపై అమెరికా నావికాదళం దిగ్బంధనం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ జలమార్గం గుండా రాకపోకలను అమెరికాయే నియంత్రిస్తోందని, దీనిని అధికారికంగా అమెరికా భూభాగంగా ప్రకటించే ఆలోచనను కూడా ఆయన గతంలో ప్రస్తావించారు. ప్రపంచంలోని ఐదో వంతు సముద్ర చమురు రవాణా ఈ మార్గం గుండానే జరుగుతుం.ట్రంప్ వాదనలను ఇరాన్ తీవ్రంగా ఖండించిం. ఇవి కేవలం 'భ్రమలు' మాత్రమేనని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కజెం ఘరిబబా కొట్టిపారేశారు. అమెరికా తన హామీలను నెరవేర్చి, వైఖరి మార్చుకునేంత వరకు హర్మూజ్ జలసంధి మూసే ఉంటుందని సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసెన్ రెజాయీ వంటి ఇతర అధికారులు స్పష్టం చేశారు. తమపై అమెరికా కొత్తగా విధించబోయే ఆంక్షలను కూడా టెహ్రాన్ తీవ్రంగా వ్యతిరేకించిం.అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్, ఇరాన్‌పై ధించనున్న కొత్త ఆంక్షల వివరాలను త్వరలో వెల్లడించనున్నారని తెలుస్తోం. ఇవి ఇరాన్‌పై ఇప్పటివరకు ధించిన వాటిలో అత్యంత కఠినమైనవని, దేశ ఆర్థిక వ్యవస్థను, ముఖ్యంగా చమురు వాణిజ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా వీటిని రూపొందించినట్లు అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ ప్రాంతంలో అమెరికా గ్బంధనం కారణంగా నౌకా రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడిం. అయితే, కొన్ని నౌకలు అమెరికా భద్రత నడుమ లేదా ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణిస్తున్నాయి. అంతర్జాతీయ చట్టాల ప్రకారం, ఇలాంటి జలసంధులపై ఏ ఒక్క దేశానికీ పూర్తి ఆధిపత్యం ఉండదని నిపుణులు పేర్కొంటున్నారు.

## విశాఖ వేదికగా 'బ్రిక్స్' క్రీడా తీర్మానం.. కీలక ప్రతిపాదనలు చేసిన భారత్

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వేదికగా జరిగిన బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం–2026 విజయవంతంగా ముగిసిం. క్రీడారంగంలో సభ్య దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన 'బ్రిక్స్ క్రీడా ఉమ్మడి ప్రకటన'కు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. చర్చలు, పరస్పర గౌరవం, సమ్మిళితత్వంతో ముందుకు సాగాలని దేశాలు పునరుద్ఘాటించాయి .భారత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బ్రిక్స్ సభ్య దేశాల క్రీడా మంత్రులు, సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. క్రీడల అభివృద్ధి, భవిష్యత్ సహకారంపై కీలక ప్రాధాన్యతలను చర్చించారు. సమావేశాన్ని ప్రారంభించిన కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, కేవలం ప్రకటనలకే పరిమితం కాని బలమైన క్స్ క్రీడా భాగస్వామ్యాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. "అథ్లెట్లు, కోచ్‌ల మార్పిడి, ఉమ్మడి పోటీలు, క్రీడా విజ్ఞానాన్ని పంచుకోవడం వంటి అంశాల్లో వాస్తవ వేదికలను సృష్టించాలి" అని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ తన క్రీడా వ్యవస్థను సమూలంగా మారుస్తోందని, క్షేత్ర స్థాయి నుంచి పతకాల వేదిక వరకు అవకాశాలను సృష్టిస్తోందని మాండవీయ వివరిం చారు. క్రీడా వస్తువుల తయారీని బలోపేతం చేయడానికి భారత్ చేస్తున్న కృషిని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. "మేక్ ఇన్ ఇండియా, ప్లే ఇన్ ఇండియా, గ్రో విత్ ఇండియా" నినాదంతో ప్రపంచ తయారీదారులు, టెక్నాలజీ కంపెనీలు, పెట్టుబడిదారులను భారత్‌కు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

## తెలంగాణలో విద్యార్థులకు ఏటా రూ.12,000

తెలంగాణలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అందించే 'నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్' (చీవీమీ) పథకం 2026–27 విద్యా సంవత్సరానికి దరఖాస్తుల గడువు సమీపిస్తోంది. అర్హులైన విద్యా ర్థులు ఆగస్టు 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకో వాలని అధికారులు సూచిస్తు న్నారు. ఆర్థికంగా వెనుక బడిన ప్రతిభావంతులైన విద్యార్థులు 8వ తరగతి తర్వాత చదువును మధ్యలో ఆపకుండా ప్రోత్సహిం చడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం.ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.1,000 చొప్పున, ఏడాదికి మొత్తం రూ.12,000 ఆర్థిక సహాయం అందుతుంది. ఈ సహాయం 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు, అంటే మొత్తం నాలుగేళ్ల పాటు కొనసాగుతుంది. కుటు ంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షలకు మించని విద్యార్థులు ఈ స్కాల ర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. విద్యా ర్థులు 7వ తరగతిలో కనీసం 55% మార్కులు సాధిం చి ఉండాలి (ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు 5% మిన హాయింపు ఉంటుంది).రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఈ పరీక్షలో మెంటల్ ఎబిలిటీ టెస్ట్ (MAT), స్కొలాస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (SAT) ఉంటాయి. అయితే, నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్లు, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులు కారు. స్కాలర్‌షిప్ కొనసాగా లంటే, విద్యార్థులు ప్రభుత్వ లేదా ఎయిడెడ్ పాఠ శాలలు/కళాశాలల్లోనే చదు వును కొనసాగించాల్సి ఉంటుంది. దరఖాస్తుకు రేపే చివరి తేదీ కావడంతో, అర్హులైన విద్యార్థులు వెంటనే స్పందించాలని అధికా రులు కోరుతు న్నారు. పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు విధానం కోసం అధికారిక వెబ్‌సైట bse.telangana.gov.inను సందర్శించవచ్చు.

# మున్సిపల్ కార్మికులపై దాడి చేసిన వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

**-తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**

రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 23 తెలంగాణ పత్రిక.



అత్తాపూర్ సర్కిల్ పరిధిలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలి పురంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులపై దాడి జరిగిన సమాచారం తెలిసిన వెంటనే మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ కు తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ ఌ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో ఉన్న వర్కర్లను పరామర్శించి సమాచారం తెలుసుకోవడం జరిగింది. పోలీస్ స్టేషన్ లో దాడి చేసిన వ్యక్తి పై కార్మికులు కే.కృష్ణ, వి.అలువేలమ్మ, సి.వెంకటమ్మ, ఆర్.యాదమ్మ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఉదయం లేచి ప్రజల ఆరోగ్యాల కోసం విధులు నిర్వహిస్తున్నటువంటి కార్మికులపై దాడి చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇలాంటి దాడులు కార్మికులపై చేసే కార్మికులు ఏ విధంగా విధులు నిర్వహిస్తారని మండిపడ్డారు. పారిశుధ్య పనులు ఏదైనా చేయించుకోవాలంటే కార్మికులను కొట్టి చేయించుకోవడం కాదు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చెయ్యాలి. బస్తీలలో విధులు నిర్వహిస్తున్న సమయంలో తాగి పారిశుధ్య కార్మికుల పై దాడి చేస్తున్నటువంటి వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సిఐ ని కోరడం జరిగిందన్నారు . అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ జి.జాషువా, జె.మహేందర్, కే.సంగీత, వి.రాజు కార్మికులు సబిత, రాములమ్మ, ఉషారాణి, జె.యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి ఘటన.. టౌన్ ప్లానింగ్ అధికారి సస్పెన్షన్

ఈ ఘటనలో పక్కనే ఉన్న భవనానికి కూడా నష్టం జరిగింది. ఈ క్రమంలోనే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవడం లో విఫలమైన మాదాపూర్ టౌన్ ప్లానింగ్ అధికారి సంతోశ్ కుమార్‌ను.. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన సస్పెండ్ చేశారు. తక్షణమే ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. శాఖాపరమైన విచా రణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని కమిష నర్ సృజన తెలిపారు. ఈ సస్పెన్షన్ సమయంలో హెడ్‌క్వా ర్టర్స్ పరిధి దాటరాదని ఆదేశించారు. మాదాపూర్ టౌన్ ప్లానింగ్ అధికారి సంతోశ్ కుమార్ తన అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్ వీడొద్దని కమిషనర్ సృజన హుకుం జారీ చేశారు. ఈ ఏడంతస్తుల భవన నిర్మాణం దగ్గర నిరం తరాయంగా శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగు తోంది. ఈ భవనాన్ని అధికారులు పూర్తిగా నేలమట్టం చేయ నున్నారు. సాధారణ జేసీబీలతో కూలిస్తే పక్క భవనాలకు కూడా ప్రమాదం పొంచి ఉండటంతో పెద్ద క్రేన్ అవసరమ ని అధికారులు గుర్తించారు. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా ఈ ఘటన స్థలానికి భారీ క్రేన్ ఆలస్యంగా చేరుకోనుంది. ఈ క్రేన్‌తో ఈ ఏడంతస్తుల భవన నిర్మాణం పక్కన ప్రమాదకరంగా మారిన భవనాన్ని కూడా యంత్రా ంగం పూర్తిగా కూల్చేయనుంది. ఈ ఏడంత స్తుల భవనం కూలిన ఘటనపై సైబరాబాద్ మునిసి పల్ కార్పొరేషన్ అధికారులు తెలంగాణ ప్రభుత్వానికి నివేదిక సమర్పి ంచారు. ఈ నిర్మాణానికి కనీస అనుమతులు లేకుం డానే ఈ బిల్డింగ్ నిర్మిస్తున్నట్లు సీఎంసీ అధికారుల నిర్ధారిం చారు. సెట్‌బ్యాక్ నిబంధనలు బేఖాతరు చేశారని గుర్తించా రు. భవన నిర్మాణంలో తప్పనిసరిగా సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించలేదని అధికారులు నిర్ధారించారు. గతంలో టౌన్ ప్లానింగ్ అధికారులు మూడు నోటీసులు ఇచ్చిన బేఖాతారు చేస్తూ ఈ భవనాన్ని నిర్మించారని అధికారులు తెలిపారు. జూన్ 17వ తేదీన బిల్డర్‌కు ఫైనల్ నోటీస్ ఇచ్చినా నిర్మాణం కొనసాగించినట్లు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రౌండ్ ప్లస్ ఆరు అంతస్తులు, పెంట్‌హౌస్ నిర్మించారని వెల్లడించారు. నాసిరకం మెటీరియల్‌తో ఈ భవనాన్ని నిర్మించినట్లు ఇంజినీరింగ్ అధికారులు ఈ నివేదికలో తెలిపారు. నాణ్యత లేని నిర్మాణ సామగ్రి ఉపయోగించినట్లు సీఎంసీ అధికారులు నివేదికలో ప్రస్తావించారు. ఈ భవన నిర్మాణ సమయంలో సరైన సాంకేతిక పర్యవేక్షణ లేకపోవడం కూడా భవనం కూలడానికి కారణాల్లో ఒకటని సీఎంసీ అధికారులు చెబుతున్నారు.

## రాహుల్ గాంధీకి దమ్ముంటే తెలంగాణలో 'ఛత్రోంకీ గూంజ్' పెట్టాలి

తెలంగాణకు రావాలని రాహుల్ గాంధీని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణకు రాహుల్ గాంధీని ఒక్క విద్యార్థి కూడా రానివ్వడని అన్నారు. తెలంగా ణలో అడుగుపెడితే రాహుల్ గాంధీని విద్యార్థులే అడ్డుకుంటారని తెలిపారు. గతంలో హైదరాబాద్‌కు వచ్చిన రాహుల్ గాంధీ.. విద్యార్థులకు ఇచ్చిన హామీ లు మరిచిపోయారని ఆయన పేర్కొన్నారు. ఆదివారం న్యూఢిల్లీలో ఎన్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యార్థుల సమస్యలపై బీజేపీ కార్యాలయం ముందు రెండు రోజులు నిరాహార దీక్ష చేస్తామని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై ఈ దీక్ష చేపడు తున్నట్లు తెలిపారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయి లు రూ.12 వేల కోట్లు ఉన్నాయని చెప్పారు. సిబ్బం దికి విద్యాసంస్థలు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తమ నిరాహార దీక్షకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదన్నారు. పోలీసుల అనుమతి లేకున్నా.. పార్టీ కార్యాలయ ంలోనే తమ దీక్ష చేపడతామని ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రూ.4 వేల కోట్లు ఫీజు రీయిం బర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని చెప్పారు. హైకోర్టు జోక్యం చేసుకుంటే తప్ప ఫీజు రీయింబ ర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఈ అంశంలో ప్రభు త్వానికి హైకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. తెలం గాణలో ప్రభుత్వాన్ని హైకోర్టు నడిపిస్తుందని చెప్పా రు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి మారుపేరని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబం.. రాష్ట్రాన్ని దోచుకుందనే అభియోగం ఉండేదని.. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సోదరుల మీద అలాంటి ఆరోపణలు వస్తున్నాయన్నారు. గతంలో మంత్రి కొండా సురేఖ ఓఎస్‌డీ ఓ కంపెనీ వ్యక్తిపై తుపాకీ గురి పెట్టి బెదిరిం చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమీషన్లు వసూలు చేస్తుందని తెలంగాణ బీజేపీ చీఫ్ విమర్శించారు. 22–ఏ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో అంతర్గత అసమ్మతి పెరిగిందని అభిప్రాయపడ్డారు. ఏ ప్రభుత్వం అయినా ఐదేళ్లు పూర్తి చేయాలని కోరుకుంటున్నామని చెప్పారు. కాని ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఐదే ళ్లు అధికారంలో ఉండే అవకాశం లేదని జోస్యం చెప్పారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలు తమ పార్టీ చేయదని కుండ బద్దలు కొట్టారు.

# 75 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన చందానగర్ ఎస్సై, కానిస్టేబుల్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఒక కేసు విషయంలో అనుకూలంగా వ్యవహరించేందుకు బాధితుడి నుంచి రూ. 75,000 లంచం డిమాండ్ చేసిన చందానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై, కానిస్టేబుల్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి లంచం డబ్బును స్వాధీనం చేసుకున్నారు. అధికారులను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ జరుపుతున్నారు.



## కేపీహెచ్‌బీలో కిడ్నాప్ ప్రాంక్.. అసలు ట్విస్ట్ ఇదే!

(తెలంగాణ పత్రిక), (ఆగస్టు 23) కేపీహెచ్‌బీ కాలనీ: ముగ్గురు యువకులు సరదాగా విందు చేసుకుం టుండగా.. ఓ యువకుడు ప్రియురాలికి పంపిన ప్రాంక్ మెసేజ్ చివరకు పోలీసులకు రూ.30 లక్షల నగదు పట్టుబడేలా చేసింది. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని చంద్రగిరి పరిసర ప్రాంతాలకు చెందిన దేశినేని సుమంత్, మాకాటి మనోజ్, కనుమూరి గౌతమ్ కొంతకాలంగా కేపీహెచ్‌బీలోని ఇండిస్ వన్‌సిటీ గేటెడ్ కమ్యూనిటీలో షేరింగ్‌పై ఫ్లాట్ తీసుకుని నివసిస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి ముగ్గురూ కలిసి విందు చేసుకుంటుండగా.. మద్యం మత్తులో ఉన్న సుమంత్ తనను ఎవరో కిడ్నాప్ చేశారంటూ ప్రియురాలికి సరదాగా ప్రాంక్ మెసేజ్ పంపాడు. దీంతో ఆందోళనకు గురైన ఆమె వెంటనే 112కు ఫోన్ చేసింది. సమాచారం అందుకున్న ఎస్సై రాజు, పెట్రోలింగ్ సిబ్బంది వన్‌సిటీలోని ఆ ఫ్లాట్‌కు చేరుకున్నారు. అక్కడ యువకులను విచారిస్తున్న సమయంలో పోలీసులకు సూట్‌కేసులో రూ.30 లక్షల నగదు కనిపించింది. అంత పెద్ద మొత్తంలో నగదు ఎందుకు ఉందని ప్రశ్నించగా.. యువకులు సరైన సమాధానం ఇవ్వలేకపోయినట్లు పోలీసులు తెలిపారు. దీంతో పోలీసులు వారి ఫోన్లను పరిశీ లించగా.. క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించిన వ్యవ హారాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విచారణలో మాకాటి మనోజ్ అసిస్టెంట్ ఫిల్మ్ డైరెక్టర్‌గా, కనుమూరి గౌతమ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నట్లు గుర్తించారు. దేశినేని సుమంత్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలినట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన కేపీహెచ్‌బీ పోలీసులు.. రూ.30 లక్షల నగదుకు సంబంధించిన వివరాలు, బెట్టింగ్ వ్యవహారంపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# బిజినెస్

## వంటగ్యాస్ సిలిండర్లకు కాలం చెల్లనుందా? కేంద్రం తాజా ఆదేశాలు

**ఎల్పీజీ నుంచి పీఎన్‌జీకి మార్పు వేగవంతం చేయాలని కేంద్రం నిర్ణయం**
**ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారి నియామకానికి రాష్ట్రాలకు ఆదేశం**
**పీఎన్‌జీ కనెక్షన్ ఉన్నచోట ఎల్పీజీ వాడకం నిలిపివేయాలని స్పష్టం**
**నిబంధనలు మీరితే ఎల్పీజీ సరఫరా నిలిపివేసే అవకాశం**
**ఇంధన భద్రత, సురక్షిత వాడకం కోసమే ఈ చర్యలని వెల్లడి**



దేశవ్యాప్తంగా వంట గ్యాస్ వినియోగంలో కీలక మార్పును వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఎల్పీజీ (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్) సిలిండర్ల నుంచి పీఎన్‌జీ (పైప్డ్ నేచురల్ గ్యాస్)కి మారే ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రతి జిల్లాలో ఒక నోడల్ అధికారిని నియమించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. పీఎన్‌జీ నెట్‌వర్క్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఈ మార్పును త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది.దఈ మేరకు కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ మిట్టల్ ఆగస్టు 21న రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు లేఖ రాశారు. పీఎన్‌జీ కనెక్షన్ల విస్తరణలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (CGD) సంస్థలు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (రావీజ), వినియోగదారుల మధ్య సమన్వయం కోసం జిల్లా స్థాయి పరిపాలనా మద్దతు అత్యవసరమని ఆయన లేఖలో నొక్కిచెప్పారు. ఎల్పీజీ కంటే పీఎన్‌జీ సురక్షితమైనది, పర్యావరణ అనుకూలమైనది కావడంతో పాటు సిలిండర్ల పంపిణీ భారాన్ని తగ్గిస్తుందని కేంద్రం పేర్కొంది. ఇటీవల 2026 ప్రారంభంలో పశ్చిమాసియా సంక్షోభం సమయంలో ఎల్పీజీ సరఫరాకు అంతరాయాలు ఏర్పడగా, దేశీయంగా ఉత్పత్తి అయ్యే పీఎన్‌జీ సరఫరా మాత్రం నిలకడగా కొనసాగింది. ఈ నేపథ్యంలోనే దిగుమతి చేసుకునే ఎల్పీజీపై ఆధారపడటాన్ని తగ్గించి, ఇంధన భద్రతను పెంపొందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ప్రభుత్వం అత్యవసర వస్తువుల చట్టం-1955 కింద కొన్ని నిబంధనలను జారీ చేసింది. దీని ప్రకారం, పీఎన్‌జీ సౌకర్యం ఉన్న ఇళ్లు ఎల్పీజీ కనెక్షన్‌ను కలిగి ఉండకూడదు. అధికారులు నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా పీఎన్‌జీకి దరఖాస్తు చేసుకోని వారి ఎల్పీజీ కనెక్షన్‌ను నిలిపివేసే అధికారం కూడా ఉంటుంది. కొత్తగా నియమించే జిల్లా నోడల్ అధికారులు (జిల్లా సరఫరా అధికారి స్థాయికి తగ్గకుండా) హౌసింగ్ సొసైటీల నుంచి అనుమతులు పొందడం, గ్యాస్ కంపెనీల మధ్య సమన్వయం చేయడం, వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించడం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా జిల్లా స్థాయి నోడల్ అధికారులను నామినేట్ చేసి, వారి వివరాలను పంపాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. నిర్ణీత గడువులోగా ఈ మార్పును పూర్తిచేయడమే లక్ష్యమని స్పష్టం చేసింది.

## జట్టు మారతాడన్న ప్రచారానికి చెక్.. గోవాకే ఫిక్స్ అయిన సచిన్ తనయుడు

**-గోవా జట్టుతోనే కొనసాగనున్న అర్జున్ టెండూల్కర్**
**-జట్టు మారతాడంటూ వచ్చిన ఊహాగానాలకు ఫుల్‌స్టాప్**
**-2022-23 సీజన్ నుంచి గోవాకు ప్రాతినిధ్యం వహిస్తున్న సచిన్ తనయుడు**
**-గోవా తరఫున ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో 50 వికెట్లు పడగొట్టిన అర్జున్**
**-ఐపీఎల్ 2026లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున అరంగేట్రం**




భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు, యువ పేసర్ అర్జున్ టెండూల్కర్ తన దేశవాళీ క్రికెట్ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరదించాడు. రాబోయే దేశవాళీ సీజన్‌లో కూడా అతను గోవా జట్టుకే ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇటీవల గోవా జట్టు ఒమన్‌లో పర్యటించగా, అర్జున్ ఆ టూర్‌కు దూరంగా ఉన్నాడు. దీంతో అతను గోవా జట్టును వీడి మరో జట్టుకు మారతాడంటూ ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తల్లో నిజం లేదని, అర్జున్ గోవాతోనే కొనసాగుతాడని అసోసియేషన్ వర్గాలు స్పష్టం చేసినట్లు స్పోర్ట్స్‌స్టార్ తన కథనంలో పేర్కొంది. 2022-23 సీజన్‌కు ముందు మెరుగైన అవకాశాల కోసం ముంబై నుంచి గోవాకు మారిన 26 ఏళ్ల అర్జున్, అప్పటి నుంచి జట్టులో కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఈ ఎడమచేతి వాటం పేసర్ గోవా తరఫున ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో ఇప్పటివరకు 50 వికెట్లు పడగొట్టాడు. కేవలం బౌలింగ్‌లోనే కాకుండా బ్యాటింగ్‌లోనూ తన నైపుణ్యాలను గణనీయంగా మెరుగుపరుచుకున్నాడు. రంజీ ట్రోఫీలో రాజస్థాన్‌పై సెంచరీ సాధించి తన బ్యాటింగ్ సత్తాను చాటాడు. దీంతో అన్ని ఫార్మాట్లలోనూ గోవా జట్టుకు అతను ముఖ్యమైన ఆటగాడిగా మారాడు. ఇక ఐపీఎల్ 2026 సీజన్‌లో అర్జున్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన సీజన్ చివరి మ్యాచ్‌లో అరంగేట్రం చేసి, 36 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. ఈ మ్యాచ్ అనంతరం సచిన్ టెండూల్కర్ తన కుమారుడి సహనాన్ని, కష్టపడే తత్వాన్ని ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. అవకాశం కోసం ఓపికగా ఎదురుచూసి, దాన్ని సద్వినియోగం చేసుకున్నావంటూ కొనియాడాడు. అంతకుముందు అర్జున్ ముంబై ఇండియన్స్ జట్టులో కూడా సభ్యుడిగా ఉన్నాడు.

## భారత్-శ్రీలంక టెస్టులో ఉద్రిక్తత.. బౌలర్‌పైకి దూసుకెళ్లిన యశస్వి జైస్వాల్

**భారత్-శ్రీలంక రెండో టెస్టులో చోటుచేసుకున్న ఘటన**
**ఔటయ్యాక బౌలర్ ఫెర్నాండోతో జైస్వాల్ తీవ్ర వాగ్వాదం**
**ఒకరినొకరు ఎదుర్కొని తలలతో ఢీకొన్నంత పనిచేసిన ఆటగాళ్లు**
**వికెట్‌కు ముందు ఫెర్నాండో బౌలింగ్‌లో జైస్వాల్ హ్యాట్రిక్ ఫోర్లు**




కొలంబో వేదికగా భారత్, శ్రీలంక జట్ల మధ్య జరుగుతున్న సిరీస్‌లోని చివరి టెస్టు మ్యాచ్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, లంక పేసర్ అసిత ఫెర్నాండో మధ్య మైదానంలో తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆదివారం మ్యాచ్ తొలి రోజు లంచ్ విరామానికి కొద్దిసేపటి ముందు ఈ ఘటన చోటుచేసుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ ఇన్నింగ్స్ 17వ ఓవర్ చివరి బంతికి, ఫెర్నాండో అద్భుతమైన డెలివరీతో జైస్వాల్‌ను బౌల్డ్ చేశాడు. అయితే, వికెట్ పడిన వెంటనే మైదానంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. శ్రీలంక ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా, యశస్వి డగౌట్ వైపు వెళుతున్న క్రమంలో అసిత ఫెర్నాండో కొన్ని వ్యాఖ్యలు చేశాడు. దీంతో జైస్వాల్ ఒక్కసారిగా వెనక్కి తిరిగి అతడిని నిలదీశాడు. ఆగ్రహానికి గురైన జైస్వాల్, బౌలర్ ఫెర్నాండో వైపు దూసుకెళ్లి వాగ్వాదానికి దిగాడు. ఇద్దరి మధ్య మాటల యుద్ధం ముదరడం, ఒకరికొకరు అత్యంత సమీపంలోకి రావడంతో మైదానంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ గొడవకు ముందు, ఫెర్నాండో బౌలింగ్‌లోనే జైస్వాల్ వరుసగా మూడు బంతుల్లో మూడు బౌండరీలు బాదాడు. ఆ తర్వాత బంతికే యశస్వి అవుట్ కావడంతో ఫెర్నాండో దూకుడుగా సంబరాలు చేసుకోవడం, లంక ఆటగాళ్ల వ్యాఖ్యలు జైస్వాల్ ప్రతిస్పందనకు కారణమయ్యాయి. ఈ ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 53 బంతులు ఎదుర్కొని 9 ఫోర్ల సాయంతో 45 పరుగులు చేసి వెనుదిరిగాడు.

# క్రీడలు

## పడిక్కల్ ఖాతాలో మరో సెంచరీ.. రెండో టెస్టు తొలిరోజు భారత్ 300-5




రెండో టెస్టులోనూ సెంచరీతో కదం తొక్కిన దేవదత్ పడిక్కల్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ స్కోరు 300/5 బౌన్సర్ తగిలి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన రిషబ్ పంత్ మూడు వికెట్లతో రాణించి లంకను పోటీలో నిలిపిన అసిత ఫెర్నాండో అర్ధశతకంతో ఆకట్టుకున్న శుభ్‌మన్ గిల్ శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (117) వరుసగా రెండో శతకంతో కదం తొక్కాడు. దీంతో సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్ (రాజా) మైదానంలో ఆదివారం ప్రారంభమైన మ్యాచ్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 5 వికెట్ల నష్టానికి 300 పరుగులు చేసింది. పడిక్కల్ సెంచరీతో భారత్ భారీ స్కోరుపై కన్నేసినప్పటికీ, రెండో కొత్త బంతితో శ్రీలంక బౌలర్లు విజృంభించి కళ్లెం వేశారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ 45, కేఎల్ రాహుల్ 18 పరుగులు చేశారు. అయితే, శుభ్‌మన్ గిల్ (50) అర్ధశతకంతో ఆదుకున్నాడు. ముఖ్యంగా పడిక్కల్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కట్ షాట్లతో లంక బౌలర్లపై ఆధిపత్యం చెలాయించాడు. ఆఖరి సెషన్‌లో రవీంద్ర జడేజా (43)తో కలిసి 74 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. సెంచరీ పూర్తి చేశాక పడిక్కల్ మరింత వేగంగా ఆడాడు. అయితే, ఆఖరి సెషన్‌లో భారత్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. లహిరు కుమార వేసిన పదునైన బౌన్సర్ ఎడమ చేతి మణికట్టుకు బలంగా తగలడంతో వికెట్ కీపర్ రిషబ్ పంత్ రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడాడు. అతని గాయం తీవ్రతపై స్పష్టత రావాల్సి ఉంది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన జడేజా దూకుడుగా ఆడాడు. మరోవైపు, అద్భుతంగా ఆడుతున్న పడిక్కల్‌ను స్పిన్నర్ కేశర నువంత ఔట్ చేశాడు. రెండో కొత్త బంతిని అందుకున్న అసిత ఫెర్నాండో, అద్భుతమైన ఇన్‌స్వింగర్‌తో జడేజాను క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో శ్రీలంక శిబిరంలో ఆనందం వెల్లివిరిసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ధ్రువ్ జురెల్ (7), అరంగేట్ర ఆటగాడు సారాంశ్ జైన్ (4) క్రీజులో ఉన్నారు. లంక బౌలర్లలో అసిత ఫెర్నాండో 3 వికెట్లతో రాణించగా, లహిరు కుమార ఒక వికెట్ పడగొట్టాడు. మొత్తంగా తొలి రోజు ఆట ఇరు జట్లకు సమంగా ముగిసింది.

తెలంగాణ పత్రిక


## భర్త చనిపోతే బొట్టు, గాజులు ఎందుకు తీసేయాలి? అనసూయ ప్రశ్న

ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ చేసిన తాజా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. భర్త మరణించిన తర్వాత మహిళలు బొట్టు, గాజులు, కాటుక వంటి అలంకరణలకు దూరంగా ఉండాలనే సంప్రదాయాన్ని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై తనకు చాలాకాలంగా ఉన్న సందేహాన్ని ఓ వీడియో ద్వారా అనసూయ వెల్లడించారు.తన తండ్రి మరణించిన తర్వాత తన తల్లి బొట్టు, గాజులు, కాటుక వంటి అలంకరణలను వదిలేయడం తనను ఎంతో బాధించిందని అనసూయ తెలిపారు. సమాజం ఏమనుకుంటుందోనన్న కారణంతోనే ఆమె అలా చేయాల్సి వచ్చిందని చెప్పారు.చిన్నప్పటి నుంచే అమ్మ, అమ్మమ్మల ద్వారా అమ్మాయిలకు బొట్టు, గాజులు, గజ్జెలు, గోరింటాకు వంటి అలంకరణలు పరిచయం అవుతాయని అనసూయ గుర్తుచేశారు. పెళ్లికి ముందే ఇవన్నీ మహిళల జీవితంలో భాగమవుతుంటే, వాటిని భర్తతో మాత్రమే ఎందుకు ముడిపెట్టాలన్నదే తన ప్రశ్న అని ఆమె అన్నారు.భర్త మరణించినప్పుడు అలంకరణలు వదులుకోవడం సంప్రదాయంగా ఉంటే, తల్లి లేదా అమ్మమ్మ మరణించినప్పుడు కూడా మహిళలు అదే విధంగా చేయాలి కదా? అని ఆమె ప్రశ్నించారు. ఈ ఆచారం వెనుక ఉన్న కారణం తనకు అర్థం కావడం లేదని పేర్కొన్నారు.అయితే తాను ఏ సంప్రదాయాన్ని కించపరచడం లేదని అనసూయ స్పష్టం చేశారు. తనకు కలిగిన వ్యక్తిగత సందేహాన్ని మాత్రమే వెల్లడిస్తున్నానని చెప్పారు. మహిళ బొట్టు పెట్టుకోవాలా, గాజులు ధరించాలా, అలంకరించుకోవాలా అనేది ఆమె స్వంత నిర్ణయంగా ఉండాలని అభిప్రాయపడ్డారు.అనసూయ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు మహిళల వ్యక్తిగత స్వేచ్ఛకు ఆమె మద్దతు పలకడాన్ని సమర్థిస్తుండగా, మరికొందరు సంప్రదాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.



## 13 ఏళ్ల కెరీర్ పై రాశీ ఖన్నా ఏమన్నారంటే...!



ప్రముఖ నటి రాశీ ఖన్నా భారత చిత్ర పరిశ్రమలో తన 13 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. 2013లో 'మద్రాస్ కేఫ్' చిత్రంతో నటిగా అరంగేట్రం చేసిన ఆమె, అప్పటి నుంచి సమయం చాలా వేగంగా గడిచిపోయిందని అన్నారు. పనిని ఎల్లప్పుడూ ఒక అదృష్టంగా భావించడం వల్లే తనకు అలా అనిపించిందని పేర్కొన్నారు. ఇటీవల '120 బహదూర్' చిత్రంలో ప్రత్యేక పాత్రలో కనిపించిన రాశీ, తన కెరీర్‌ను గుర్తుచేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణం గురించి రాశీ ఖన్నా మాట్లాడుతూ, "పదమూడేళ్లు సుదీర్ఘ సమయం. కానీ, పనిని ఎప్పుడూ ఒక అదృష్టంగానే భావించాను కాబట్టి సమయం తెలియలేదు. 'మద్రాస్ కేఫ్' రోజుల్ని గుర్తుచేసుకుంటే, నా ప్రయాణం ఎందుకు మొదలైందో తెలుస్తుంది. నేను చెప్పాలనుకున్న కథలకు ఆ సినిమా అవకాశం ఇచ్చింది. ఈ ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు" అని తెలిపారు. 'మద్రాస్ కేఫ్' తర్వాత ఆమె కెరీర్ వేగం పుంజుకుంది. తొలి సినిమా నుంచే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాశీ ఖన్నా, హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో విజయవంతంగా రాణిస్తున్నారు. విభిన్న భాషల్లో నటించడం కేవలం యాదృచ్ఛికం కాదని, స్పష్టమైన ప్రణాళికతోనే బహుభాషా నటిగా పాన్-ఇండియా స్థాయిలో గుర్తింపు పొందారని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాశీ ఖన్నా పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతున్న 'ఫర్జీ' వెబ్ సిరీస్ రెండవ సీజన్‌లో ఆమె నటిస్తున్నారు. షాహిద్ కపూర్, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో ఆమె ఆర్‌బీఐ అధికారిణి మేఘా వ్యాస్ పాత్రను మరోసారి పోషించనున్నారు. దీనితో పాటు, సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా రాబోతున్న తమిళ యాక్షన్ థ్రిల్లర్ 'ధర్మన్'లోనూ, బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ హీరోగా అనీస్ బాజ్మీ తెరకెక్కిస్తున్న కామెడీ డ్రామాలోనూ ఆమె హీరోయిన్‌గా కనిపించనున్నారు.

## ప్రశాంత్ వర్మ 'మహాకాళి' నుంచి రేపు అక్షయ్ ఖన్నా 'యుద్ధరావం'







బ్లాక్‌బస్టర్ చిత్రం 'హనుమాన్'తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, తన సినిమాటిక్ యూనివర్స్ (పీవీసీయూ) నుంచి మరో భారీ చిత్రాన్ని ప్రకటించడం తెలిసిందే. 'మహాకాళి' అనే శక్తివంతమైన టైటిల్‌తో రాబోతున్న ఈ లేడీ సూపర్ హీరో చిత్రంలో బాలీవుడ్ సీనియర్ నటుడు అక్షయ్ ఖన్నా రాక్షస గురువు శుక్రాచార్యుడి పాత్ర పోషిస్తున్నారు. 'శుక్రాచార్యుడి యుద్ధరావం' పేరిట దీనికి సంబంధించిన కీలక అప్‌డేట్‌ను రేపు (ఆగస్టు 24) ఉదయం 11:34 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా వెల్లడించింది.'హనుమాన్' చిత్రంతో ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌కు అద్భుతమైన పునాది పడింది. ఇప్పుడు అదే యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఈ 'మహాకాళి' చిత్రంపై అంచనాలు భారీగా నెలకొన్నాయి. "మీరు ఇప్పటివరకు వినని సరికొత్త ప్రపంచాన్ని చూసేందుకు సిద్ధంగా ఉండండి" అంటూ చిత్ర బృందం ఇచ్చిన క్యాప్షన్, సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రంలో కన్నడ భామ భూమి శెట్టి లీడ్ రోల్ పోషిస్తోంది. పూజా అపర్ణ కొల్లూరు 'మహాకాళి' చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ఆర్‌కే దుగ్గల్ సమర్పణలో రివాజ్ దుగ్గల్ ఆర్‌కేడీ స్టూడియోస్, ఎస్‌ఓఆర్‌కేడీ స్టూడియోస్ పతాకాలపై నిర్మిస్తున్నారు.ఈ సినిమా తారాగణం చూస్తే దీని స్థాయి ఏంటో స్పష్టమవుతోంది. అక్షయ్ ఖన్నాతో పాటు శ్రియారెడ్డి, సముద్రఖని, నాజర్, రోహిత్ సురేష్ సరాఫ్, మురళీ శర్మ, రజత్ కపూర్, జితిన్ గులాటి వంటి వివిధ పరిశ్రమలకు చెందిన ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ భారీ తారాగణం సినిమాను పాన్ ఇండియా స్థాయిలో మరో మెట్టు ఎక్కించనుంది. సాంకేతికంగా కూడా ఈ చిత్రాన్ని ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానున్న ఈ సినిమాను ఐమ్యాక్స్ 3డీ, డాల్బీ సినిమా వంటి అధునాతన ఫార్మాట్లలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ప్రము ఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రానికి డిజిటల్ భాగ స్వామిగా వ్యవహరిస్తోంది. సురేష్ రగుతు సినిమాటోగ్రఫీ, శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్షన్ అందిస్తున్నారు. 'హనుమాన్' తర్వాత పీవీసీయూ నుంచి వస్తున్న ఈ 'మహాకాళి' రౌద్రం ఎలా ఉండబోతుందోనని సినీ ప్రియులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143